



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

మంగళవారం 22 ఏప్రిల్ 2025 పేజీలు 12


## భూభారతి చట్టం రైతుల సమస్యలకు

# పరిష్కార వేదిక





శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 21) :** భూభారతి చట్టం-2025 రైతులకు చుట్టంలో సకల సమస్యలకు పరిష్కార వేదికగా ఉంటుం దని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు ఇబ్రహీంపట్నం మండలంలోని శాస్త్ర గార్డెన్‌లో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం -2025పై అవగాహన సదస్సు కార్య క్ర మంలో స్థానిక శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డిల తో కలిసి పొంగులేటి పాల్గొన్నారు. మిగతా 2లో

## ప్రజావాణికి

# 68 ఫిర్యాదులు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 21) : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలిసి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (68) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. రెవెన్యూ శాఖ -27, ఇతర శాఖలకు -41, మొత్తం 68 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ఇలా.. ప్రయాణమెలా...?

- 33వ డివిజన్‌లో రోడ్డు గుంతలమయంగా.. ఉంది
- అద్వాన స్థితిలో మెయిన్ రహదారీ పట్టించుకోని మున్సిపల్ అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు
- వీకర్ సెక్షన్‌లో నిరుపేద ప్రజలు మొరపెట్టుకున్న మోక్షం ఎప్పుడో..



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 21): రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించక పోవడంతో మీర్ పేట్ 33వ డివిజన్లో లేనిన్ నగన్ బస్ స్టాప్ నుండి శివాల యానికి వెళ్లి మెయిన్ రహదారి గుంతలమయంగా ఉండడంతో రోడ్డు ఇలా ఉంటే ప్రయాణం మెలా అని పలు వురు స్థానికులు వాపోతున్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో లెనిన్ నగర్ మిగతా 2లో

## మానవ మేదస్సుకు

# మూలాలు గ్రంథాలయాలు

గ్రంథాలయాల భవన నిర్మాణానికి శంకుస్థాపన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 21) : మానవ మేదస్సుకు మూలాలు గ్రంథాలయాలు అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం కొందుర్గు మండల కేంద్రంలో నూతర గ్రంథాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి మిగతా 2లో

# భూభారతి చట్టం రైతుల సమస్యలకు పరిష్కార వేదిక



**మొదటిపేజీ తరువాయి...** భూభారతి చట్టంపై, అందులోని అంశాలపై వివరిస్తూ... రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం పలువురి అనుమానాలు, సందేహాలు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం - 2025 భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. రైతుల పక్షపాతిగా, వారి సమస్యలు పరిష్కరించేందుకు భూభారతి చట్టం అమలు చేస్తున్నామని అన్నారు. గతంలో రైతులు ధరణి పోర్టల్ ద్వారా చాలా ఇబ్బందులు అనుభవించారని, కార్యాలయాల చుట్టు కాళ్లు అరిగేలా తిరిగారని, అధికారులు కూడా నిస్సహాయులుగా ఉండి పోయారని అన్నారు.

ఈ దుస్థితిని మారుస్తూ, పేద రైతుల కన్నీళ్లను తుడిచే ఉద్దేశంతో ఈ నెల 14న డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు భూభారతి చట్టాన్ని ప్రారంభించామన్నారు. గతంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ రైతులకు న్యాయం చేస్తున్నామని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ప్రభుత్వం అన్ని కోణాలలో, మేధోమథనం చేసిన మీదట సమగ్ర అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ప్రతివారం కలెక్టర్, తహసీల్దార్ సహా సంబంధిత అధికారులతో సమీక్షలు జరిపి భూ సమస్యల పరిష్కారంపై పర్యవేక్షణ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు. ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యాక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వం రైతుల, పేదల, మహిళల, యువత కోసమే కట్టుబడి పని చేస్తోందని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల భూమి వివాదాలను పరిష్కరించి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ధరణి స్థానంలో కొత్తగా

భూ భారతి వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ భారతి చట్టంలో 23 సెక్షన్లు మరియు 18 నిబంధనలు ఉన్నాయని తెలిపారు. ఆధార్ తరహాలో భవిష్యత్తులో భూములకు సంబంధించి సర్వే చేసి, హద్దులు, కొలతలు, భూముల వివరాలు ఒకే పుస్తకంలో ఉండేలా 'భూధార్'ను రూపొందించనున్నట్లు తెలిపారు. సాదా బైనామాల పరిష్కారం వేగవంతం అవడంతో పాటు, వారసత్వ మ్యూటేషన్, హక్కుల సంక్రమణను గడువులో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు.భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు.తహసీల్దార్ స్థాయిలో దరఖాస్తు చేసుకుంటే న్యాయం జరగలేదని భావిస్తే ఆర్డీవోకు, అక్కడ కూడా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడినదని, భూమి రిజిస్ట్రేషన్,మ్యూటేషన్‌కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. భూభారతి ద్వారా భూమికి సంబంధించిన సమస్యలు జిల్లా స్థాయిలోనే సత్వరం పరిష్కారం అవుతాయని అన్నారు.భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టంపై అవగాహనను ఏర్పర్చుకోవాలని, దీనిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ, నియోజక వర్గంలోని అన్ని గ్రామాల ప్రజలు భూ భారతి చట్టంపై అవగాహన పెంపొందించుకొని దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామ కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ ఛైర్మన్ కోదండ రెడ్డి, డీసీసీ చీఫ్ చల్లా నర్సింహ్మారెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, ఆర్డీఓ అనంత్ రెడ్డి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ , రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలకు భూభారతి ద్వారా పరిష్కారం : జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి





మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్21): భూ సమస్యలకు భూభారతి ద్వారా పరిష్కారం దొరుకుంతుందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి అన్నారు. మండలం కేంద్రంలోని ఈశ్వర్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి (భూమి హక్కుల చట్టం -2025 ) పై నిర్వహించిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి సమయంలో భూముల సమస్యలు పరిష్కారం జరగక రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగేవారని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ కొత్త చట్టం భూ భారతి ద్వారా కార్యాలయాల చుట్టూ రైతులు తిరగాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ చట్టంపై రైతులందరూ పూర్తిస్థాయిలో అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ఆర్ఓఆర్ అప్డేషన్ చేసే అవకాశం లేదని, భూ భారతిలో అప్డేట్ చేసే అవకాశం ఉందని, మొఖా మీద ఉన్న రైతు తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే సవరణ చేసే అవకాశం ఉందన్నారు. అదే విధంగా సక్సెసన్ విషయంలో సైతం ధరణిలో ఆప్డేషన్ కు అవకాశం లేదని, భూభారతిలో చేసుకోవచ్చని చెప్పారు. సక్సేషన్, మ్యుటేషన్ కోసం దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో తహసిల్దారు విచారణ చేసి మ్యుటేషన్ చేయాలని, లేకపోతే 31వ రోజు ఆటోమేటిక్ గా మ్యుటేషన్ అవుతుందన్నారు. ఎంజాయ్ మెంట్ సర్వే విషయంలో గతంలో అసైన్మెంట్ భూములు వివాదాలు ఉంటే వాటికి ధరణిలో పరిష్కారం లేదని, భూ భారతిలో టైటిల్ ఫ్లో చార్ట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, దాని ద్వారా మళ్ళీ సవరణ చేసి అసలు హక్కుదారులకు పట్టా ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. భూ భారతి చట్టం ద్వారా 90 శాతం రైతుల భూ సమస్యలను పరిష్కారం ఇక్కడే జరుగుతుందని, కేవలం 10 శాతం మాత్రం ఆర్డిఓ స్థాయిలో, కలెక్టర్ స్థాయిలో ఉంటాయని చెప్పారు. మొఖా మీద ఉన్న వారి పేర్లను ఖాతాలో ఎక్కించడం జరుగుతుందని, అన్ సైన్డ్ ఖాతాలు ఉంటే గతంలో ఉన్న పట్టా పాస్ బుక్ ఆధారంగా చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. రైతులు భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నూతన చట్టానికి సంబంధించి ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి రైతులకు, ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, మహేశ్వరం తహశీల్దార్ సైదులు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ సభవత్ కృష్ణనాయక్,వైస్ ఛైర్మన్ చాకలి యాదయ్య,ఎంపీడీవో శైలజరెడ్డి, ఎడిఎ సుధారాణి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# హాపన్న హాస్తం మన ఎమ్మెల్యే శంకరన్న

**- ఆపదలో ఉన్నవారిని అధుకోవాడమే మన శంకరన్న**

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఏప్రిల్:22): మండల పరిధిలోని తుమ్మల పల్లి గ్రామానికి చెందిన పిట్ట బుచ్చయ్య అనే వ్యక్తి గత పది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తి సమాచారం సోమవారం నాడు ఆ గ్రామానికి చెందిన హర్షద్ ద్వారా తెలుసుకొన్నాడు. మిరు పిట్ట బుచ్చయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయం నాకు ఎందుకు చెప్పలేదని ఆయన ప్రశ్నించారు. హర్షద్ ఇప్పుడే వెళ్లి అతని భార్యకు ఆర్థిక సహాయం అందజేయ లని ఎమ్మెల్యే శంకరన్న తెలిపారు. బాధితుని ఇంటికి వెళ్లి హర్షద్ అతని భార్యకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బంగారు అంజయ్య. గొల్ల బాలయ్య పాల్గొన్నారు.

## మానవ మేదస్సుకు

# మూలాలు గ్రంథాలయాలు



**మొదటిపేజీ తరువాయి...** రూ. 1 కోటి 20 లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత గ్రంథాలయంలోని పుస్తకాలు సద్వినియోగం చేసుకోగలరని అన్నారు. యువతి యువకులు మనో విజ్ఞానానికి గ్రంథాలయం ఎంతో తోడ్పడుతుందని అన్నారు. గ్రంథాలయం యువతకు మార్గదర్శకత్వకంగా నిలుస్తుందని అన్నారు. గొప్ప గొప్ప విషయాలను గ్రంథాలయం మనకు నేర్పుతుందని తెలిపారు.

కొందుర్గు గ్రంథాలయాలని అభివృద్ధి చేస్తా..

రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మదుసుదన్ రెడ్డి

ప్రతి ఒక్కరికి భవిష్యత్తులో ఉపయోగపడే విధంగా గ్రంథాలయాలను అభివృద్ధి చేస్తానని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మదుసుదన్‌రెడ్డి అన్నారు. గ్రంథాలయాలను ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. గ్రంథాలయంలోని పుస్తకాలను చదివి జ్ఞానాన్ని పెంపొందించుకుని ఉద్యోగాలు సాధించాలని పేర్కోన్నారు. తీరిక సమయాన్ని వృధా చేయకుండా పుస్తక పఠనం చేయాలని అన్నారు. అత్యాధునిక హంగులతో కొందుర్గు గ్రంథాలయాన్ని తీర్చిదిద్దుతానని అన్నారు. గ్రంథాలయానికి స్థలాన్ని దానం చేసిన నేత పెద్ది శ్రీనివాస్ గుప్తను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్‌కుమార్, ఎంపిడిఓ లక్ష్మీఅనురాధ, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, పిఏసిఎస్ చైర్మన్ దామోదర్‌రెడ్డి కాంగ్రెస్ నేత మహమ్మద్ ఇబ్రహిం, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బ్యాగరి రవీందర్, పురుషోత్తమ్‌రెడ్డి, యాదయ్య, వేణు, కృష్ణయ్య, గోవర్ధన్‌గౌడ్ మల్లేష్‌గౌడ్, రాజేందర్‌గౌడ్, నర్సింహులు తదితరులు పాల్గోన్నారు.

# రోడ్డు ఇలా.. ప్రయాణమెలా...?



**మొదటిపేజీ తరువాయి...** 33వ డివిజన్ శివాలయానికి వెళ్లి ప్రధాన రహదారి గుంతల మయంగా మారింది. ఆ డివిజన్లో ఇద్దరు కార్పొరేటర్లు ఉన్నారు. వాళ్ళు అదే డివిజన్లో 33వ 34వ డివిజన్ల్ నుంచి గెలిచిన ప్రజా ప్రతినిధులు, ఇక్కడ అందరూ రేక్కాడితేగాని డొక్కాడని నిరుపేదల కుటుంబాలకి చెందినవారు. కానీ ఇక్కడ గుంతలమైన రోడ్లు తెగిపోయిన ప్రజా ప్రతినిధులుగాని మున్సిపల్ అధికారులుగాని పట్టించుకోవడం లేదునీ ప్రజల బాధలను ఎంజాయ్ చేస్తూ చిత్రం చూస్తున్నారు. గుంతల మాయంగా మారింది. వర్షాలు కురిసినప్పుడు గుంతల్లో నీరు చేరి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కానీ తప్ప సమస్యకు పరిష్కారం వెతకడం లేదు అని పలువురు అనుకుంటున్నారు. ప్రజా ప్రతినిధులు ఐదు సంవత్సరాలు పరిపాలన చేసి వర్షం మునిగితేనే రోడ్లు డ్రైనేజీకి వాటర్ పైపులైన్లకు తీసిన రోడ్లను కూడా మరమ్మత్తు చేయకుండా వదిలివేశారు. అన్ని డివిజన్లోకి వచ్చినట్లు వీరికి కూడా నిధులు అందిన వారు పర్సంటేజీకి కక్కుర్తి పడి అవినీతికి పాల్పడ్డట్లు స్థానికులుఅనుకుంటున్నారు. గతంలో రోడ్లు డ్రైనేజీలు వీకర్ సెక్షన్ కాలనీలో పేరుకు మాత్రమే ఖద్దరు బట్టలు వేసుకొని కొనసాగిస్తున్నారా.. కేంద్రంలో వారి ప్రభుత్వం ఉన్నా కానీ వారు అక్కడి నుంచి గెలిచిన కానీ అక్కడి సమస్య తీరడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఆ ప్రజా ప్రతినిధులు వాళ్లు కాలనీలో ఉంటూ జీవనం గడుపుతున్నారు. అంటే అది ఈనాటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి శానిటేషన్ అధికారులు కనీసం మట్టితో కానీ కంకరతో కానీ ఆ రోడ్డు గుంతలమయం కాకుండా చూడాలని స్థానికులు వాహనదారులు ప్రాధేయ పడుతూ కోరుకుంటున్నారు.

# భూ భారతితో దీర్ఘకాలిక

# భూ సమస్యల శాశ్వత పరిష్కారం.....

## ◆ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




**మోమిన్ పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21):** దీర్ఘకాలిక భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి ఎంతగానో దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.సోమవారం మోమిన్ పేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావునీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి నూతన చట్టాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు, సాదా బైనామాలు వంటి సేవలు సులభతరం అవుతుందని ఆయన తెలిపారు.ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరగకుండా గ్రామాల్లోకి ప్రజలు దగ్గరకు అధికారులు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఆయన తెలిపారు. జిల్లాలో ఉన్న అసైన్మెంట్, సాదా బైనమాలు, పాసు పుస్తకాలలోని సమస్యలను పరిష్కరించేందుకు కొత్త ఆర్ఓఆర్ చట్టం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. గ్రామీణ, గిరిజన ప్రజల భూ సమస్యలు పరిష్కరించినట్లయితే ప్రభుత్వ పథకాలైన రైతు బీమా, రైతు భరోసా ద్వారా లబ్ది పొందుతారని ఆ దిశగా పని చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు సమస్యలను తెలుసుకునేందుకు తహసిల్దార్ కార్యాలయల్లో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసి అధికారులను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.జూన్ 2వ తేదీ నుండి నూతన చట్టం భూభారతి పోర్టల్ ద్వారా భూ సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తామని తెలిపారు. అనంతరం సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. వసతి గృహంలో చేపట్టిన మరమ్మతుల పనులను కలెక్టర్ పరిశీలించారు. సామాగ్రి నిల్వ గదిలో ఉన్న బియ్యాన్ని పరిశీలించి నాణ్యత పై వసతి గృహ సంక్షేమ అధికారిని అడిగి తెలుసుకున్నారు.అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్డీఓ వాసు చంద్ర, తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎంపీడీఓ విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి నాయకులకు నరోత్తం రెడ్డి పిఏసిఎస్ చైర్మన్ లు అంజిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# స్వామి వారి లంకా దహనంలో పాల్గొన్నా

# కాంగ్రెస్ పార్టీ నేత శ్రీనివాస్ రెడ్డి ....

◆ పలువురితో కలిసి పాల్గొన్న బుయ్యని

◆ ఘనంగా జరిగిన జాతర వేడుకలు

**తాండూరు ,మేజర్ న్యూస్ :(ఏప్రిల్ 21):** తాండూరు పట్టణంలోని శ్రీ భావిగి భద్రే శ్వ ర స్వామి జాతర వేడుకల్లో భాగంగా ఆదివారం అర్ధ రాత్రి నుండి సోమవారం తెల్లవారుజామున వరకు లంకా దహనం కార్యక్రమం అంగరంగా వైభవంగా జరిగింది. ఈ లంకా దాహనం వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఆర్ బి ఓ ఎల్ ప్యాక్టరీ అధినేత ఐన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.శ్రీ భావిగి భ ద్రే శ్వ ర స్వామి టెంపుల్ చెర్మన్ పటేల్ కిరణ్, ఆలయ కమిటీ అధికారి శేఖర్ గౌడ్ తో పాటు పాలక వర్గం తదితరులతో కలిసి శ్రీనివాస్ రెడ్డి లంకాదహనం కార్యక్రమాన్ని ప్రారంభించారు.రెండు రోజుల క్రితం స్వామి వారి రతోత్సవం వేడు క ఎంతో ఘనంగా జరుగగా, లంకాదహనం వేడుకలు కూడా ఘనంగా జరిగాయి.ఈ జాతర వేడుకలు వారం రోజుల క్రితం ప్రారంభం కాగా మరో వారం రోజుల పాటు కొనసాగానున్నాయి. ఈ జాతర కు తాండూరు నియోజకవర్గం ప్రాంతం వారితో పాటు చుట్టూ పక్కల జిల్లాల వారు ముఖ్యంగా పక్క రాష్టలైన కర్ణాటక, మహారాష్ట్ర, లకు చెందిన వారు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి దర్శనం చేసుకొని వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా టెంపుల్ చెర్మన్ కిరణ్ పటేల్ తో పాటు పాలకవర్గం ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి నీ ఘనంగా సన్మానం చేశారు.స్వామి వారి సన్నిధిలో కొత్తగా అన్నీ హంగులలతో నిర్మాణం ఐన అన్నదానం సత్రం కు స్పూర్తి దాత అని శ్రీనివాస్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ల సహాయ సహకారాలతో నిర్మాణం పూర్తి కావడం అక్కడ ప్రతి రోజు అన్నదానం కార్యక్రమం సాగుతుంది అని వారు పేర్కొన్నారు.



శ్రీనివాస్ రెడ్డి ని సన్మానం చేస్తున్న దృశ్యం

## ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య



**కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21):** ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య బోధన ఉంటుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలని ప్రధానోపాధ్యాయుడు ఇల్లూరి క్రాంతి కుమార్ అన్నారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం కొడంగల్ మండల పరిధిలోని హుసేన్ పూర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రైవేటు కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సంధ్య పాల్గొన్నారు.

## జీతాలు లేక అవస్థలు పడుతున్నాం

### ఆవేదన వ్యక్తం చేస్తున్న 1962 సిబ్బంది




**కీసర,మేజర్ న్యూస్,(ఏప్రిల్ 21):** రాష్ట్ర సర్కార్ జీతాలు ఇవ్వకపోతుండటంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుకుంటున్నామని 1962 పశు సంచార వైద్య సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేడ్చల్ జిల్లా పరిధిలో పశు సంచారా వైద్య సేవలు అందిస్తున్న 1962 సిబ్బంది బాధలు వర్ణించలేనివి. నిత్యం పశు సంక్షేమం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1962సేవలు తెలిసిందే. కాగా వారికి రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ గత మూడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1962 ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు పడుతునే మేడ్చల్ జిల్లావ్యాప్తంగా మూగా జీవాలకు తాము వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1962 పశు సంచార వైద్య సేవల సిబ్బందికి జీతాలు మంజూరీ చేయాలనీ వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## గర్భిణీలకు,బాలింతలకు పోషణా పక్షంపై అవగాహన

### అంగన్వాడి సూపర్వైజర్ భాగ్యలక్ష్మి

**చౌడాపూర్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21):** చౌడాపూర్ మండల పరిధిలోని చాకల్ పల్లి గ్రామంలో మరికల్ అంగన్వాడి సెక్టార్ పరిధిలోని చాకల్ పల్లి అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్ రాములమ్మ,ఐసిడిఎస్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో పోషణ పక్షంపై గర్భిణీలకు,బాలింతలకు,పుట్టిన చిన్న పిల్లలకు పోషణ పక్షం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. బాలింతలకు,గర్భిణీలకు చిన్నపిల్లలకు పౌష్టికా పోషకాహారం అందించి వారి ఎదుగుదలకు కృషి చేయాలనే సంకల్పంతో పోషణా పక్షం కార్యక్రమం నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే పోషణ విలువలు గల పాలు,గుడ్లు,ఆకుకూరలు బాలామృతం,సిరి ధాన్యాలు పప్పు దినుసులతో కూడిన పౌష్టికాహారాన్ని అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అనురాధ, కళావతి, అనిత,గర్భిణీలు,బాలింతలు,అంగన్వాడి చిన్నారులు తదితరులు పాల్గొనడం

పోషణ పక్షంపై అవగాహన కల్పిస్తున్న సూపర్వైజర్



# గ్రంథాలయాలు విద్యా భాండాగారాలు

## షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కొత్తూరు, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 21): గ్రంథాల యాలు విద్యా బాండాగారాలతో సమానమని, గ్రంథాలయాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసు కోవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపు నిచ్చారు. సోమవారం కొత్తూరు మున్సిపాలిటిలో నూతన గ్రంథాలయ భవనాన్ని జిల్లా గ్రంథాలయ చైర్మెన్ మధుసుదన్ రెడ్డితో కలసి ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సగటు మనిషి మనో విజ్ఞానానికి గ్రంథాలయాలు ఎంతో ఉపయో గపడతాయని అన్నారు. విద్యార్థులు కూడా గ్రంథాల యాలకు వచ్చే అలవాటు చేసుకుని పోటీ పరీక్షలకు సన్నద్ధమవ్వాలని తెలిపారు. గ్రంథాలయాల్లో అందరికీ అవసరమైన అన్ని రకాల పుస్తకాలు అందు బాటులో ఉంటాయని, ప్రతి రోజు గ్రంథాలయాలకు వెల్లే విదంగా ప్రణాళిక పెట్టుకోవాలన్నారు. కొత్తూరు మున్సిపాలిటీలో అత్యాదునిత హంగులతో గ్రంథాలయాన్ని నిర్మించడం జరిగిందన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, మున్సిపల్ కమీషనర్ బాలాజీ, కాంగ్రె స్ పార్టీ మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, కాంగ్రె స్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండ్లగూడెం సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోవర్ధన్ గౌడ్, మాజీ ఎంపిపిలు వేణుగోపాల్ గౌడ్, శివశంకర్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు జంగనర్సింహ్మా, వీరమోని దేవేందర్ ముదిరాజ్, కర్రోళ్ల సురేందర్, వన్నాడ శివశంకర్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు, జగన్, అంబటి ప్రభాకర్, జనార్దన్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు కుమారస్వామి గౌడ్, చంద్రపాల్ రెడ్డి, ఎమ్మె సత్తయ్య, విజయ్‌పాల్ రెడ్డి, ఆంజనేయులు గౌడ బ్యాగరి యాదయ్య, ఇందూరి శ్రీనివాస్, నవీన్ చారి, శివ, ఆనంద్ గౌడ్, గోవింద్ నాయక్, చిలకమర్రి నర్సింహ్మా, తుప్పర బాల్‌రాజ్, యాదయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభ గోడ పత్రిక విడుదల



కందుకూరు, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 21):ఈ నెల 27 తేదిన ఎల్కతుర్తి వద్ద తలపెట్టి బీఆర్ఎస్ రజ తోత్సవ సభ గోడపత్రికను సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, నియోజకవర్గం కార్యదర్శి సామ మహేందర్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ నెల నిర్వహించే రజతోత్సవ సభ ఇది వరకు ఎక్కడ జరగని విధంగా కనివిని ఎరుగని రీతిలో జరుగుతుందని, ఈసభతో తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష అని తేటతెల్లం కాబోతుందని పేర్కొన్నారు. మాజీ మంత్రి , మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో కందుకూరు మండలం నుండి స్వచ్ఛందంగా భారీ సంఖ్యలో తరలివెళ్తున్నామని తెలిపారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చిన బీఆర్ఎస్ పార్టీ ఆధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే కరువని, తెలంగాణలో ప్రజలు ఇబ్బందుల పడుతుంటే ముఖ్యమంత్రి,మంత్రులు టూర్ల తిరుగుతూ... జల్సాలు చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు సురసాని రాజశేఖర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుక మేఘనాథ్‌రెడ్డి, డీసీసీబి డైరెక్టర్ పొట్టి ఆనంద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిట్టల పాండు, ఉపాధ్యక్షులు ఆనేగౌని దామోదర్ గౌడ్, మాజీ డైరెక్టర్ సామ ప్రకాష్‌రెడ్డి, అనుబంధ సంఘాల అధ్యక్షులు తాండ్ర ఇందిరదేవేందర్, తాళ్ల కార్తిక్, సామయ్య, మాజీ సర్పంచ్‌లు,ఎంపీటీసీలు బ్రాహ్మణపల్లి జ్యోతిచంద్రశేఖర్, శ్రీలత శ్రీహరి, యాలాల శ్రీనివాస్, సరళమ్మజంగయ్య, యాదయ్య, జంగయ్యచ నరేందర్ గౌడ్,లలిత కుమార్, నాయ కులు దర్శన్‌రెడ్డి, రాంచందర్ నాయక్, గోవర్ధన్, జైపాల్, నర్సింహ, శ్రీశైలం, రాజు, రామకృష్ణ, తేజనాయ్, మహిపాల్‌రెడ్డి, రమేష్, అంజద్, యాదయ్య, వెంకటేష్ గణేష్, రవి, వీరేష్, ప్రభాకర్, అశోక్, రాజు కుమార్, నవీన్ పాల్గొన్నారు.

# తెలంగాణలో టిడిపి అధికారంలోకి రావడం ఖాయం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21) : తెలంగాణ రాష్ట్రంలో కూడా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని నాగర్ కర్నూల్ అడ్ హక్ కమిటీ సభ్యులు సీనియర్ న్యాయవాది అండే కార్ యాదిలాల్ అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం తెలుగుదేశం పార్టీ కల్వకుర్తి నియోజకవర్గం మాజీ ఇంచార్జ్, నాగర్ కర్నూల్ అడ్ హక్ కమిటీ సభ్యులు అండేకార్ యాదిలాల్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డులను పంపిణీ చేశారు. టిడిపి సభ్యత్వం నమోదు చేసుకున్న వారికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి జాతీయ పార్టీ అధ్యక్షులు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్డులను తెలంగాణ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు పంపిణీ చేయడం జరిగిందనీ తెలిపారు. ఈ సందర్భంగా యాదిలాల్ మాట్లాడుతూ తెలుగుదేశం సభ్యత్వ కార్డుల ప్రాముఖ్యత ప్రమాదంలో చనిపోయిన వారు ఎవరైనా ఉంటే వారికి ఐదు లక్షలు బీమా వర్తించే విధంగా చంద్రబాబు నాయుడు లోకేష్ చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. టిడిపి సభ్యత్వం తీసుకొని పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు బీమా సౌకర్యాన్ని ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని తెలిపారు. ప్రజల కష్టాలను చూసి తెలుగుదేశం పార్టీని స్థాపించిన మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు దేశంలోనే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన ఘనత దివంగత ఎన్టీఆర్ కే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. పెన్షన్ పథకాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొలిసారిగా ఏర్పాటు చేసి బడుగు బలహీన, హరిజన, గిరిజన వర్గాలకు చేయూతను అందించారని తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో టిడిపి జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీతోనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ అడ్ హాక్ కమిటీ సభ్యులు వజ్ర లింగం, తిమ్మయ్య, మాజీ ఎంపీటీసీ సత్తయ్య, నాయకులు కాలె శివ, జగన్, మహేష్, నిజ లింగప్ప తదితరులున్నారు.

# ప్రజల ప్రాణాలను కాపాడండి



మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21)ః ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానిక నాయకులు అన్నారు. మణికొండ మున్సిపల్‌లో మనికొండ క్వార్టర్స్ వద్ద విద్యుత్ ట్రాన్స్‌పార్మర్‌కు ఎర్తింగ్ సరిగా లేనందు వలన పరిసర ప్రాంతాల్లో నివసించే వారికి చిన్నపాటి వర్షానికి కరెంటు షాట్ రావడంతో సోమవారం స్థానిక నాయకులు విద్యుత్ శక్తి అసిస్టెంట్ ఇంజనీర్‌కి సమస్యపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమస్యను తీరుస్తానని అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, స్థానికులు భాను చందర్, కొడిచర్ల దేవేందర్, ముత్తంగి లక్ష్మయ్య, అందెలక్ష్మణ్‌రావు, సంగం శ్రీకాంత్, బుద్దొలు బాబు, బిట్లుగా రాజు, సుమనళిని, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి అమ్మవారి గుడి కట్టాలని సమావేశం



మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21)ః మణికొండ మున్సిపల్‌లోని సోమవారం ఆర్యవైశ్యుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మణికొండలో నివసిస్తూ గత 40 సంవత్సరాలుగా వాసవి అమ్మవారి గుడిని కట్టాలని ఆర్యవైశ్యులందరని కూడగట్టడానికి ప్రయత్నం చేసినటువంటి ప్రభుత్వ విశ్రాంత ఉపాధ్యాయుడు ధరం మల్లయ్యని ఘనంగా సన్మానించడం జరిగింది. త్వరలోనే గుడి కట్టడం కోసం నూతనంగా కార్యవర్గాన్ని ఎన్నుకొవడం జరిగిందని త్వరలోనే ప్రకటిస్తామని అన్నారు. మే 3వ తారీఖున తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత మణికొండ విచ్చేసి అమ్మవారి గుడి సాధన కోసం ఆర్యవైశ్యులను అందరిని ఏకతాటిపై తీసుకొచ్చి సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రం శ్రీనివాస్, కాచం నాగరాజు, సమత, బొడ్డు శ్రీధర్, వేణుమాదవ్, అడ్వకేట్ రత్నం మరియు తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో పకడ్బందీగా ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్

## - కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 21): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ ఇందిరమ్మ ఇండ్ల జాబితా వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర వెల్లడించారు. సోమవారం కార్పోరేషన్ పరిధిలోని 9 వ డివిజన్ కిస్మత్ పూర్ లో వెరిఫికేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ.. ప్రభుత్వ మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకొని వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు ఎం.యాదయ్య, బిల్ కలెక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# 2025-26విద్య సంవత్సరానికి కోట పల్లి
# కేజీబీవీ భవనం సిద్ధం..


నూతనంగా నిర్మిస్తున్న కేజీబీవీ భవనాన్ని పరిశీలిస్తున్న మండల విద్యాధికారి చంద్రప్ప

**కోటపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21):** వికారాబాద్ జిల్లా కోట్ పల్లి మండలంలోని కరీంపూర్, ఎన్కేపల్లి గ్రామాల సరిహద్దులో నిర్మాణం కొనసాగిస్తున్న కేజీబీవీ పాఠశాల భవన నిర్మాణ పనులను మండల విద్యాధికారి చంద్రప్ప పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ ఇంజనీర్ రామ్ కిషోర్ తో మాట్లాడుతూ... 2025- 26 విద్య సంవత్సరంకు భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆయన సూచించారు. 5ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న కేజీబీవీ భవనములోని 5తరగతి గదులు, 3ల్యాబ్స్, 1లైబ్రెరీ, 8డార్మెట్రీలు, 1స్టడీ హాల్, 1కిచెన్, 1డైనింగ్ హాల్, 1ఉపాధ్యాయుల గది, 1ప్రిన్సిపాల్ గది, 1 నర్సింగ్ రూమ్, 1స్టోర్ రూమ్లతో కలిపి మొత్తం 24గదులతో 2025- 26 విద్య సంవత్సరంకు అందించేందుకు పనులు కొనసాగిస్తున్నామని వారు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని విధమైన వసతులను ఏర్పాటు చెయ్యడం జరుగుతుందని భవన నిర్మాణ ఇంజనీర్ మండల విద్యాధికారికి వివరించారు . పెచ్చులూడిన పాఠశాల భవనాలను పరిశీలించిన ఎంఈఓ కోటపల్లి మండలంలోని బార్వాద్ తాండ, మద్గుల్ తండా , మోత్కుపల్లి, జిన్నారం, కంకణాలపల్లి గ్రామాలలోని పాఠశాల భవనాలు పెచ్చులూడి స్లాబులు పూర్తిగా శిథిలావస్థలో ఉన్న పాఠశాలల ఆయన పరిశీలించారు. పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్న పాఠశాలలను మరమ్మత్తులు చేసేందుకు జిల్లా కలెక్టర్ కు రెండు రోజుల్లో నివేదికను పంపుతామని ఆయన తెలిపారు. పాఠశాలలను పరిశీలించిన వారిలో మండల అభివృద్ధి అధికారి డానియల్, ఇంజనీర్ జితేందర్, ప్రధానోపాధ్యాయులు. రత్నకుమారి, విశ్వేశ్వర్, శారద, శ్రీనివాస్, అఖిల, శేఖర్, ప్రణయ్, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పెచ్చులూడిన పాఠశాల స్లాబులను పరిశీలిస్తున్న మండల విద్యాధికారి చంద్రప్ప



## సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి:

- ◆ అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి
- ◆ ప్రజావాణిలో 106 ఫిర్యాదుల స్వీకరణ


సంబంధిత అధికారులతో ఫిర్యాదులపై మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఏప్రిల్,21):** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలపై అర్జీలను డిఆర్ఓ హరిప్రియతో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 106 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ శాఖల్లో ప్రజల సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో సమర్పించబడిన వినతులపై సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించి, వాటిని వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు.దరఖాస్తులపై చేపట్టిన చర్యలను ఆన్లైన్ పోర్టల్లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజల ఫిర్యాదులను పెండింగ్లో ఉంచకుండా, ప్రాధాన్యతనిస్తూ ఎప్పటికప్పుడు పరిశీలన జరిపి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.


ప్రజలనుంచి వినతులని స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్

## ఉపాధ్యాయ వృత్తిలో పదవీ విరమణ సర్వసాధారణం

- ◆ మాధురి సేవలు మర్చిపోలేనివి ఎంఈఓ రమేష్
- ◆ వృత్తి నిబద్ధతకు నిదర్శనం మాధురి
- ◆ ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు
- ◆ పిఆర్టీయు అధ్యక్షులు కృష్ణరెడ్డి,కార్యదర్శి రాములు



**యాలాల మేజర్ న్యూస్ :(ఏప్రిల్ 21)** పిఆర్టీయు ఉద్యోగ విరమణ సన్మానాన్ని పొందుతున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవనూర్ జిహెచ్ఎం మాధురి సన్మాన కార్యక్రమం పిఆర్టీయూ టిఎస్ యాలాల మండల శాఖ అధ్యక్షతన తాండూర్ పట్టణంలో సల్లా గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు, ఉపాధ్యాయురాలు మాధురి పదవీ విరమణ అభినందన సభలో ముఖ్యఅతిథిగా ఎంఈఓ రమేష్ హాజరై శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కడియాల చంద్రశేఖర్ దోమ అమర్నాథ్,దర్మిది వెంకట్రామ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ...నిరుపేద విద్యార్థుల జీవితాలలో జ్ఞాన జ్యోతి వెలిగించి ఎంతో మందిని ఉన్నత స్థానాలలో నిలిపిన ఆమె జీవితం ధన్యం అయింది అన్నారు,రాష్ట్ర మాజీ బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్,ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఉద్యోగికి పదవీ విరమణ సర్వసాధారణమని,శేష జీవితం ఆనందంగా గడపాలని అన్నారు.నూతనంగా ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించిన వారికి ఆమె ఆదర్శం అని కానియాడారు,ఈ కార్యక్రమంలో మొగులయ్య,మహేష్,విజయకుమార్,ప్రభాకర్ చారీ ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాలు తదితరులు పాల్గొన్నారు,

## చిరు ధాన్యాలతో పోషకాలు

- ◆ ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలి
- ◆ సూపర్ వైజర్ మీనాక్షి
- ◆ ముకుందాపూర్ లో పోషకాహార వారోత్సవం



**యాలాల మేజర్ న్యూస్: (ఏప్రిల్ 21)** చిరు ధాన్యాలతో ఆరోగ్యానికి అవసరమయ్యే పోషకాలు అందుతాయని యాలాల సూపర్ వైజర్ మీనాక్షి అన్నారు.సోమవారం యాలాల మండలం ముకుందాపూర్ అంగన్వాడి కేంద్రంలో పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు,ఈ కార్యక్రమానికి హాజరైన సూపర్ వైజర్ మీనాక్షి మాట్లాడుతూ..పోసిన పక్వాడ పక్షంలో భాగంగా మొదటి 1000 రోజుల పై దృష్టి,పోషకాహార లోపం నివారించడం,పిల్లలలో ఉబ్బకాయని తగ్గించి ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి, గర్భిణీ స్త్రీలకు బరువులు తీయడం, భోజనం,అంగన్వాడీ కేంద్రంలో గర్భవతులు బాలింతలు రోజు వచ్చి ఆరోగ్యకరమైన భోజనం తినడం గురించి, పిల్లలలో పెరుగుదల పర్యవేక్షణ,పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం అంగన్వాడి కేంద్రంలో పోషకార వారోత్సవం లభిస్తుందని అన్నారు.బాలింతలు తమ శిశువులకు ఆరు నెలల పాటు తల్లిపాలనే ఇవ్వాలన్నారు.అప్పుడే శిశువుల్లో రోగ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఎదుగుతారని అన్నారు.దీంతో పాటు వ్యాధి నిరోధక టీకాలను ఇప్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, నాయకులు ఉదయ్ కుమార్ అంగన్వాడి టీచర్లు, ఆయాలు, ఆరోగ్య సిబ్బంది,గర్భిణి.చిన్నారులు పాల్గొన్నారు.



## తల్లులు మంచి పోషకాలు గల ఆహారంను తీసుకోవాలి.

### - పెద్దేముల్ మండల సుప్రవైజర్ సునిత

**పెద్దేముల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21 ):** తల్లులు మంచి పోషకాలు గల ఆహారంను తీసుకోవాలని పెద్దేముల్ మండల అంగన్వాడీ సుప్రవైజర్ సునిత అన్నారు. సోమవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని మన్నాన్ పల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషక పక్వాడా కార్యక్రమంలో భాగంగా పిల్లలకు తల్లులకు పోషకాహంరం, శుభ్రత గురించి వివరించి వారి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సుప్రవైజర్ సునిత మాట్లాడుతూ గర్భిణీలు - బాలింతలు ఎక్కువగా ఆకు కూరలు, కురగాయలు, విటమిన్లు కలిగిన ఆహర పదార్థాలను తీసుకోవాలని సూచించారు. దీంతో పుట్టబోయో బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు చిన్న వయస్సులోనే బిడ్డ మెదడు ఎదుగుదల చాల వేగంగా ఉంటుంనందున బిడ్డలపై ప్రత్యేక దృష్టి పెట్టవలసి ఉందన్నారు. 14నుండి 18 ఏళ్ల లోపు కిషోర బాలలకు, గర్భేణీలు, బాలంత లకు మంచి ఆహర పోషనాలు ఉండే భోజనం అందచేయాలన్నారు. ముఖ్యంగా చిరుదాన్యాలు, ఆకు కూరలు, పాలు, పండ్లు, గుడ్లు ఇవ్వాలని సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంకు వచ్చిన బాలింతలకు, గర్భిణిలకు అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్అలావతి తదిరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
మంగళవారం
22 ఏప్రిల్ 2025

# బీజేఎంసీలో ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల వెరిఫికేషన్

## – కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర




గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 21): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా లబ్ధిదారుల జాబితా వెరిఫికేషన్ ను పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర వెల్లడించారు. సోమవారం కార్పోరేషన్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పోరేషన్ కమిషనర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లు, లబ్ధిదారుల జాబితా వెరిఫికేషన్, వార్డు అధికారుల ద్వారా రాజీవ్ యువ వికారం దరఖాస్తుల వెరిఫికేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ.. వార్డు అధికారులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. వెరిఫికేషన్ ప్రక్రియలో ఎలాంటి సందేహాలు ఉన్నా తమ దృష్టికి తేవాలని పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మేనేజర్ ఈ.మంజులత, డిప్యూటీ ఈఈ జీ.యాదయ్య, ఆర్ఓ కే.శివకుమార్, ఏఈఈ వీ.రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాలాపూర్‌లో చోటు చేసుకున్న దారుణం

★మెడికల్ డ్రగ్స్ తీసుకొని యువకుడు మృతి... ఇద్దరి పరిస్థితి విషమం



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 21): మెడికల్ డ్రగ్స్, ఇంజక్షన్ల తీసుకొని ఓ మైనర్ యువకుడు మృతి చెందిన,ఇద్దరు పరిస్థితి విషమంగా నున్న ఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రాచకొండ కమిషనరేట్ బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మెడికల్ డ్రగ్స్ తీసుకొని ఇంటర్మీడియట్ విద్యార్థి మొహమ్మద్ అబ్దుల్ నాసర్ (17) మృతి చెందారు. బాలాపూర్ ఇన్స్పెక్టర్ ఎం. సుధాకర్ తెలిపిన వివరాలు ప్రకారం... సుల్తాన్ పూర్ కు చెందిన మొహమ్మద్ అబ్దుల్ నాసర్ (17) ఫస్ట్ ఇయర్ ఇంటర్మీడియట్ చదువుతున్నాడు, అది ప్రాంతానికి చెందిన షాబాజ్ (22) మరో మైనర్ యువకుడుతో ఆముగ్గురు విద్యార్థులకు మెడికల్ డ్రగ్స్ విక్రయిస్తున్న షాహినగర్ చెందిన నాసర్ స్నేహితుడు సాహిల్(22) వద్ద గుర్తు తెలియని మాత్రలు, ఇంజక్షన్లు కొనుగోలు చేసే వారు అంటఅని తెలిపారు. దీంతో సాహిల్ మత్తు ఇంజక్షన్లను నాసర్ తోపాటు షాబాజ్ మరో యువకుడికి ఇచ్చారు. ఆ ముగ్గురు కళ్ళు తిరిగి స్పృహ తప్పిన వెంటనే అపస్మార్క స్థితికి చేరుకుంటున్నా వారిని నాసర్ ను ఉస్మానియా ఆస్పత్రికి మిగతా ఇద్దరిని ఓ వై సి ఆసుపత్రికి తరలించారని వెల్లడించారు. అనుమతులు లేకుండా మత్తు ఇంజక్షన్లు టాబ్లెట్లు అమ్ముతున్న సాహిల్ అనే యువకుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మోడీని గద్దె దించితే కార్మికుల సమస్యలు తీరుతాయి : సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ







శంషాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21) : రాష్ట్ర స్థాయి భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభలు రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ ఆద్వర్యంలో జిల్లా కార్యదర్శి పానుగంటి పర్వతాలు ఆద్వర్యంలో శంషాబాద్ ఎంఎంఆర్ గార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శంషాబాద్ అంబేద్కర్ విగ్రహం నుంచి భారీ ఎత్తున భవన నిర్మాణ కార్మికులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంఎంఆర్ గార్డెన్ లో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత దేశ అభివృద్ధికి నిర్మాణ రంగంలో పనిచేస్తున్న వివిధ అనుబంధ కార్మిక పాత్ర ఎంతో ఉందని ఆయన అన్నారు. కానీ కార్మికులకు శ్రమకు తగ్గ ఫలితం లేకుండా పోయింది అందుకు ఈ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలని అన్నారు. కేంద్రంలో పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వం 24 చట్టాలను రద్దు చేసి కార్మికులకు అన్యాయం చేసిందని ఆయన అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం ప్రకారం ప్రతి ఒక్కరికీ 6 వేల రూపాయల పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా 600ల కోట్ల రూపాయలు వున్న ఎలాంటి ప్రయోజనం కార్మికులకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీని గద్దె దించే వరకు ప్రతి ఒక్కరూ ఏఐటీయూసీ సీపీఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు పానుగంటి పర్వతాలు బహిరంగ సభ ముఖ్యఅతిథి డాక్టర్ కే నారాయణ, సిపిఐ జాతీయ కార్యదర్శి ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు పాలమాకుల జంగయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి ఆందోజు రవీంద్ర చారి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం నరసింహ ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గన్న అరపు రమేష్ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కే రామస్వామి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సామిడి శేఖర్ రెడ్డి ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శులు ఎస్ మల్లేష్ హరి సింగ్ నాయక్ ఎం శ్రీను నాయక్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకన్న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే నర్సింహారెడ్డి జిల్లా అధ్యక్షుడు దాసరి ప్రసాద్ నర్రగిరి తదితరులు పాల్గొన్నారు.

# 5వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

## –ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె.వై ప్రణయ్




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 21) : ఈనెల 25,26,27వ తేదీల్లో ఖమ్మం పట్టణంలో జరిగే 5వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె.వై ప్రణయ్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ చేవెళ్ల డివిజన్ కమిటీ సమావేశం సోమవారం అంబేద్కర్ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ కార్యదర్శి అరుణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్రంలో బీజేపీ తీసుకుని వచ్చిన నూతన విద్యావిధానం అమలు చేయాలంటే దేశంలో 4లక్షల82వేల కోట్లు అవసరం కాగా 1,25,000 కోట్లు అంటే కేవలం మొత్తం బడ్జెట్‌లో 2.32శాతం మాత్రమే కేటాయించారన్నారు. కేంద్రం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దేశ విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్, ప్రైవేట్ రంగానికి విద్యను అప్పజెప్పే కుట్రలు చేస్తుందన్నారు. కేంద్ర బడ్జెట్‌లో విద్యకు బడ్జెట్ నిధులు కోతలు పెట్టడాన్ని నిరసనగా అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న బడ్జెట్‌లో 30శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖకు మంత్రిని నియమించాలన్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ నూతన డివిజన్ కమిటీ వేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నూతన డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్, డివిజన్ ఉపాధ్యక్షులు సమీర్, యశ్వంత్, వివేకానంద, దిలీప్, సహాయ కార్యదర్శులు చరణ్‌గౌడ్, చందుతేజ, పండు, సోషల్ మీడియా చిరంజీవి, సాయిగణేష్, డివిజన్ కమిటీ సభ్యులు దేవేందర్, సాయిగౌడ్, రాహుల్, హరికృష్ణ, బన్ని, నవీన్, శశాంక్ తదితరులు ఉన్నారు.

# పిల్లలకు తల్లిపాలే శ్రేయస్కరం

## జిమ్స్ మెడికల్ కళాశాల వైద్యులు




ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 21): చిన్నారులకు తల్లిపాలే శ్రేయస్కరమని, పౌష్టికాహరం తీసుకోవడం ద్వారా పిల్లలు, గర్భినులు, బాలింతలు సంపూర్ణ ఆరోగ్యం సొంతం చేసుకున్న వారవుతారని జిమ్స్ మెడికల్ కళాశాల వైద్యులు పూనమ్ సుతార్, దివ్య లు అన్నారు. సోమవారం ఫరూఖ్‌నగర్ మండలంలోని కిషన్‌నగర్ గ్రామంలో ఐసిడిఎస్ సహాకారంతో అంగన్‌వాడీ కేంద్రం వద్ద జిమ్స్ హోమియోపతి మెడికల్ కళాశాల, ఆసుపత్రి నేషనల్ సర్వీస్ స్కీమ్ వారు పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైద్యులు మాట్లాడుతూ తల్లి పాలు, పౌష్టికాహారం నవజాత శిశువులను అంటువ్యాదుల నుండి రక్షిస్తుందన్నారు. పాలిచ్చే తల్లులకు రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశాలు చాలా తక్కువన్నారు. గర్భవతులు, బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆహారం పై వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బాగంగా తల్లులకు, కిషోరబాలికలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ సూపర్ వైజర్ అండాలు, పల్లె దవాఖానా వైద్యులు జగదీశ్, ఏఎన్ఎంలు, అంగన్ వాడీ టీచర్‌లు సమత,సుజాత,స్వాతి, హేమ, లత తదితరులు పాల్గొన్నారు.

# నేడు భూ భారతిపై అవగాహన సదస్సు

- హాజరుకానున్న జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి
- ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి
- రైతులు అధిక సంఖ్యల్లో హాజరు కావాలి
- తహసీల్దార్ ఎంవివి ప్రసాద్



మంచాల, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై నేడు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఎంవివి ప్రసాద్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. నేడు మండల కేంద్రంలోని దండేట్కర్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10:30 ని.లకు భూ భారతి పోర్టల్‌పై నిర్వహించే అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డితో పాటు, స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి హాజరవుతారని తెలిపారు. కావున మండలంలోని ప్రజలు, రైతులు, మాజీ ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు హాజరు కావాలని కోరారు.

# చౌదరి గూడెం దక్ష పాఠశాలలో తల్లితండ్రులకు పాదాభివందనాలు



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఏప్రిల్ 22): మండల కేంద్రము లో నీ దక్ష పాఠశాల లో సోమవారం నాడు తల్లి తండ్రుల కు విద్యార్థుల చే పాదాభివందనం కార్యక్రమం జరిపారు. పాఠశాల కరస్పాండెంట్ గూడ రమేశ్ మాట్లాడుతూ మనం చిన్నతనం నుంచే పిల్లలకు మన సంప్రదాయం అంటే గురువులు, తల్లితండ్రులు తెలియ చేయడం మన కర్తవ్యమని ఆయన తెలిపారు. ప్రతి విద్యార్థి తన తల్లిని తండ్రిని మించిన దైవం లేదు అని ఆయన అన్నారు. ప్రతితల్లితండ్రులు చిన్న వయసులోనే మన సంప్రదాయం గురించి అన్ని విషయాలు నేరుగా మీ పిల్లలకు నేర్పించండి అని ఆయన అన్నారు. ప్రస్తుతం ఈ రోజు విద్యార్థులచే ఆయా తల్లితండ్రలకు పాదపూజ చేయించాలనే సంకల్పంతో కార్యక్రమం ప్రారంభ ము చేస్తున్నామని కరస్పాండెంట్ గూడ రమేశ్ తెలిపారు. ప్రతి విద్యార్థి తన తల్లిని తండ్రి కి పాదపూజ చేసి వారి తో ఆశీర్వాదం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్స్ పాల్, ఉపాధ్యాయులు తదితరులు



# మా గ్రామంలో సంత ఏర్పాటు చేయాలి

## వారాంతపు సంత ఏర్పాటుతో రైతులకు మేలు

## పంచాయతీ కార్యదర్శి కి గ్రామస్తుల వినతి



**పూడుర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21):**
మా గ్రామంలో వారాంతపు సంత ఏర్పాటు చేయాలని నాయకులు శ్రీనివాస్ రెడ్డి,రైస్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు.సోమవారం మండల పరిధిలోని చేన్గోముల్ గ్రామంలో వారాంతపు సంత ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శి పరశురాం కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గత 20 ఏళ్ల క్రితం గ్రామంలో వారాంతపు సంత జరిగేదని తెలిపారు.సంత ఏర్పాటు చేస్తే ఉపాధి దొరికే అవకాశం ఉందని అన్నారు.సంత ఏర్పాటు చేయడం వల్ల రైతులు పండించిన పంటను నేరుగా ఇక్కడే అమ్ముకునే అవకాశం లభిస్తుందని తెలిపారు రైతులకు మెరుగైన వసతులు కల్పించి దుకాణాల ఏర్పాటు కొరకు కృషి చేయాలని కోరారు దీంతో గ్రామపంచాయతీకి ఆదాయం వస్తుందన్నారు.గ్రామం అభివృద్ధి జరగాలంటే అన్ని హంగులతో కూడిన సౌకర్యాలు కలిగి ఉండాలని సూచించారు.మా గ్రామంలో ప్రతి సోమవారం సంత నడిచేదని చుట్టు చుట్టుపక్కల గ్రామాల రైతులు వారు పండించిన పంటలు నేరుగా అమ్ముకునేవారని తెలిపారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి సోమవారం సంత నడిచే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు అనంతరం పంచాయతీ కార్యదర్శి పరశురాం మాట్లాడుతూ.. ఇట్టి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సంత ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మజీద్ ఖాన్, బీజేవైఎం రాజు,కృష్ణ గౌడ్, మాణిక్యం గౌడ్,సుధాకర్, బందయ్య,జహంగీర్, అంజయ్య,రహీం తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సీ యం ఆర్ ఎఫ్....

### బొంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు



**దోమ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21):**
దోమమండల పరిధిలో ని బొంపల్లి గ్రామానికి చెందిన డివిటి నరేష్ గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ లో చెస్రా చికిత్స చేసుకోవడము జరిగింది..ఇట్టి విషయం స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి తెలుపగ సీ యం ఆర్ ఎఫ్ కింద 56000రూ చెక్కు మంజూరు చేయడం జరిగింది..రామ్మోహన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ ఇట్టి చెక్ ను స్థానిక బొంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుసోమవారం నరేష్ కు అందజేయడము జరిగింది..ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోళ్ల సురేష్, బొంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుమల్లరెడ్డి,బాలరాజు, చంద్రశేఖర్, రాము,మహేష్,నర్సింలు,బీమాయా,యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బుద్లాపూర్ గ్రామంలో బడిబాట కార్యక్రమం....



**దోమ, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 21):**
దోమ మండల పరిధిలో ని బుద్లాపూర్ గ్రామంలో ముందస్తుగా సోమవారం బడిబాట కార్యక్రమంను బుద్లాపూర్ పాఠశాల ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దోమ మండల విద్యాధికారి వెంకట్ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రామం లో పర్యటించి ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులు తో మాట్లడి మా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలన్నారు. మన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, డిజిటల్ క్లాస్, ఉచిత మధ్యాహ్న భోజనం, స్కాలర్ షిప్, 2 జతల యూనిఫామ్ విద్యావంతులైన ఉపాధ్యాయుల చే నాణ్యమైన బోధన ఇవ్వడం జరుగుతుంది మీ పిల్లల భవిష్యత్ కి మేము గ్యారంటీ ఇస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి రాములు, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటయ్య, పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మన్ , సువర్ణ టీచర్, భీంలానాయక్ ,మధు, పాఠశాల విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

# పూర్తి స్థాయి పరిహారం అందించాలని అధికారులకు వినతి

**కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21):**
కొడంగల్ మండలంలోని అప్పాయి పల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 19 లో భూములు ఇచ్చిన రైతులకు పూర్తిస్థాయిలో పరిహారం అందించాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్ పల్లి శ్రీనివాస్, రైతులు శేఖర్ గౌడ్, పకీరప్ప, రాములు గౌడ్, నర్సమ్మ, మోతిబాయ్, వడ్డే శివమ్మ, రవీంద్రమ్మ, సావిత్రమ్మ, కిష్టయ్య, వడ్డే బసప్పలు కోరారు. సోమవారం కొడంగల్ లో కడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, తహసిల్దార్ విజయ్ కుమార్ తో పాటు తాండూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో డివిజినల్ అడ్మినిస్ట్రేషన్ అధికారి కి వినతి పత్రాలు అందించారు. సర్వే నంబర్ 19 లో మెడికల్, వెటర్నరీ కళాశాలలకు ప్రభుత్వం సేకరించిన భూములలో తమకు పూర్తిస్థాయి పరిహారం అందించలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు పూర్తిస్థాయి విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన అధికారులు జిల్లా కలెక్టర్ తో మాట్లాడి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.



## ప్రజావాణిలో ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలి: ఎంపీఓ రతన్ సింగ్




**పెద్దేముల్ , మేజర్ న్యూస్ (ఏ ప్రిల్ 21):**
సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగే ప్రజా వాణి కార్యక్రమంలో ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలని మండల ఇన్చార్జీ ఎంపిడీ ఓ రతన్ సింగ్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజా వాణిలో మండల పరిషత్, విద్యుత్, అంగన్వాడి, ఉపాధి హామి, ఐకేపీ అధికారులతో పాటు తదితరులు పాల్గొన్నారు. ఉద యం 10.30 నిమిషాల నుండి మధ్యాహ్నం 1గంట వరకు జరుగు ప్రజా వాణి కార్యక్రమంకు అందరు తప్పకుండా సమయపాలనతో పాటు హజరుకావాలన్నారు. ముఖ్యంగా అన్ని శాఖల అధికారులు తప్పకుండా హజరయ్యేల చూడాలని పలువురు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపిడిఓ రతన్ సింగ్, ఉపాధి హామి పీఓ నర్సిములు, ఐకేపీ ఏపీఓ బాలయ్య, అంగన్వాడి సుప్రవైజర్ అనిత,విద్యుత్ సిబ్బందితో పాటు తదితరులు పాల్గోన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలివెళ్దాం

### - బీఆర్ఎస్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.డి గాయాజ్



**వికారాబాద్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21):**
వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఏప్రిల్21(ప్రజాదర్బార్): బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభకు మన జిల్లాలోని అన్నిప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున్న తరలిరావాలని బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ వికారాబాద్ మండల అధ్యక్షుడు ఎస్.డి గాయాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించనున్న ఎల్కతుర్తి సభ చరిత్రా త్మకమైనదని అన్నారు. ఉద్యమ సమయంలోనూ ఇప్పుడూ బహిరంగ సభలకు కేసీఆర్ పిలుపునిస్తే లక్షలాదిగా ప్రజలు తరలివస్తారని, అందుకు కేసీఆర్ పట్ల ప్రజలకు ఉన్నవిశ్వాసమే కారణమని అన్నారు. గడిచిన 16 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసపు మాటలతో ప్రజలను మోసం చేస్తూనే ఉన్నదని ఆరోపించారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాలకు భిన్నంగా వ్యవహరించడం కాంగ్రెస్నైజమని దుయ్యబట్టారు. ప్రపంచం మెచ్చుకునే రీతిలో కేసీఆర్ కాళేశ్వరం కట్టి తెలంగాణలో సాగు, తాగునీటికి కొదవ లేకుండా చేశారని, ఫలితంగా అద్భుతమైన పంటలుపండేట్లు చూశారని గుర్తుచేశారు. కేసీఆర్తె లంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేశారని గుర్తు చేశారు.తెలంగాణ బాపు కేసీఆర్ ను మళ్ళీ అధికారంలోకి తీసుకువస్తే ప్రజలకు మంచి రోజులు వస్తాయని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.బిఆర్ఎస్ మహా సభకు అన్ని వర్గాల ప్రజలు రావాలని కోరారు.

# రాజీవ్ యువ వికాసానికి 1722 దరఖాస్తులు

### - ఇన్చార్జీ ఎంపీడీఓ రతన్ సింగ్

**పెద్దేముల్, మేజర్ న్యూస్(ఏప్రిల్ 21 ):**



రాజు యువ వికాసంకు ఈ నెల 19వ తేది వరకు పెద్దేముల్ మండలంలోని 37 గ్రామ పంచాయతీల నుండి 1722 మంది మ్యాన్వల్ ద్వార మండల పరిషత్ కార్యాలయంలో దర ఖాస్తులు చేసుకున్నారని పెద్దేముల్ ఎంపీడీఓ రతన్ సింగ్ సోమవారం తెలియచేశారు. ఆన్లైన్ ద్వార పూర్తి సమాచారం రాలేదన్నారు.

# ప్రజావాణి కి 140 ఫిర్యాదులు

◆ వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పూర్తి చేయాలి

◆ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21):** ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశి ంచారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజా వాణి సందర్భంగా జిల్లాలో వివి ధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 140 పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమ స్యలు, భూ సర్వే, గ్రామ పంచాయతి , ఇతర శాఖలకు సంబంధించిన సమస్యల పై దర ఖాస్తులు సమర్పించారని తెలి పారు. మండలాలకు సంబం ధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించారు. ఆన్లైన్ రికార్డు చెక్ చేసి, ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యా దులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యా దులను సంబంధిత అధికా రులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకు ఒటామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్, తదితరులు పాల్గొన్నారు.



# ఏసీబీ వలలో నాగారం డీఈఈ రఘు, మరో ఇద్దరు వర్క్ ఇన్స్పెక్టర్‌లు

◆ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ

◆ రంగారెడ్డి సెంట్రల్ జోన్ డీఎస్పీ ఆనంద్‌కుమార్ నేతృత్వంలో దాడి



**కీసర,మేజర్ న్యూస్, ఏప్రిల్ 21 :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాగారం మున్సిపాలిటీలో లంచం తీసుకుంటున్న అధికారులను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా సోమవారం పట్టుకున్నారు. సుమారు రూ.11 లక్షల విలువైన సీసీ రోడ్ పనుల బిల్లులు క్లియర్ చేయడానికి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుదర్శనం రఘు (ఏఓ:1) ఫిర్యాదుదారుని నుంచి రూ.1.30 లక్షల లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. మొదటి విడతగా రూ.1,00,000 లంచం తీసుకుంటుండగా వర్క్ ఇన్స్పెక్టర్ వి. రాకేష్ (ఏఓ:2) ఏసీబీకి చిక్కాడు. అతని కుడిచేతి వేళ్లపై రసాయన పరీక్షలో సానుకూలత తేలింది. ఈ దాడిని రంగారెడ్డి సెంట్రల్ జోన్ ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ సారథ్యంలో అధికారులు నిర్వహించారు. విచారణలో మున్సిపాలిటీకి చెందిన మరో వర్క్ ఇన్స్పెక్టర్ వి. సురేష్ (ఏఓ:3) కూడా లంచా వ్యవహారంలో భాగమని తేలింది. ముగ్గురిని అరెస్టు చేసి నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు. కేసు విచారణ కొనసాగుతోంది.

**ప్రజలకు ఏసీబీ విజ్ఞప్తి:**

ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేసినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1064కు ఫోన్ చేయాలి. వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ ( తెలంగాణ ఏసీబీ, ఎక్స్‌ఏతెలంగాణ ఏసీబీ,) ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అధికారులు హామీ ఇచ్చారు.

# చలివేంద్రాలను విరివిగా ఏర్పాటు చేయాలి

◆ ఘట్కేసర్ రైతు సేవా సహకార సంఘం మాజీ డైరెక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి




చలివేంద్రం ప్రారంభించిన బోయపల్లి సత్తిరెడ్డి

**ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21) :** వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఘట్కేసర్ రైతు సేవా సహకార సంఘం మాజీ డైరెక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని జోడిమెట్ల చౌరస్తా వద్ద కి శే బద్దం కృష్ణ రెడ్డి, బద్దం బుచ్చి రెడ్డి బుచ్చమ్మ, బద్దం నర్సింహా రెడ్డి గార్ల జ్ఞాపకార్థం బికెఆర్ ఎంటర్ ప్రైజెస్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డితో కలసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బోయపల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ వాహణ దారులు, ప్రయాణికుల దాహార్తి తీర్చడానికి జాతీయ రహదారి బస్సు స్టాండ్ల సమీపంలో చలివేంద్రాలు విరివిగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలన్నారు. మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని స్వచ్ఛంద సంస్థలు, సేవా సంస్థలు చలివేంద్రాలను విరివిగా ఏర్పాటు చేసి బాటసారుల దాహార్తిని తీర్చాలని ఆయన సూచించారు. ప్రచండ బానుడి ప్రతాపాన్ని తట్టుకోవడానికి జాగ్రత్తలు పాటించాలని, మధ్యాహ్నం వేలలో బయటికి రాకుండా ఉదయం, సాయంత్రం సమయాలలో పనులు చేసుకోవాలని సూచించారు. వేసవి ఎండలు మండిపోతుండడంతో ప్రజల దాహార్తి తీర్చడానికి బికెఆర్ ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు మందడి సురేందర్ రెడ్డి, నాయకులు కరుణాకర్ రెడ్డి, బద్దం జగన్ మోహన్ రెడ్డి, సామల సందీప్ రెడ్డి, సామల కొండల్ రెడ్డి, బోయవల్లి రాజేశ్వర్ రెడ్డి, అముదాల శ్రీశైలం, సామల సత్తిరెడ్డి, జయసింహా రెడ్డి, విజయ్ రెడ్డి, రిశిందర్ రెడ్డి, కమల్ కిషోర్, సందీప్, సుదీప్, కార్తీక్, వంశీ, రఘు, ప్రశాంత్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ శేరి వెంకటరెడ్డి ....



**దౌల్తాబాద్, మేజర్ న్యూస్(ఏప్రిల్ 21):** మండల పరిధిలోని చల్లాపూర్ గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఎస్ చైర్మన్ శేరి వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు పండించిన పంటను వారి కల్లాల దగ్గర ఆరబెట్టి తీసుకొని రావాలని సూచించారు. రైతులు కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి అమ్మి మోసపోవద్దని కొరరు. ఈ కార్యక్రమం లో పిఏసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్ ,మాజీ జడ్పీటీసీ పకీరప్ప,మాజీ సర్పంచ్ కిష్టమ్మ ,బాల్ రాజ్,మాజీ సర్పంచ్ శరణయ్య,ఏ.గంగాధర,.గుండేపల్లి మాజీ సర్పంచ్ మధు,మాజీ వైస్ ఎంపిపి వెంకట్ రాములు,ఎమ్. రాఘవేందర్ ,మాజీ వార్డ్ మెంబెర్ సి మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రజా ప్రతినిధులకు, రాజకీయ పార్టీలకు సమాచారం ఇవ్వకుండా ఇందిరమ్మ కమిటీల సమావేశం ఎలా నిర్వహిస్తారు

**- సుర్వి శ్రీనివాస్ గౌడ్**



**ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21) :** ఇందిరమ్మ కమిటీ సమావేశాలు వార్డులలో మాజీ ప్రజా ప్రతినిధులకు కనీస సమాచారం ఇవ్వకుండా మున్సిపాలిటీ కమిషనర్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని పోచారం మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సుర్వి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లిలో సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ వార్డులలో ప్రభుత్వ సంక్షేమాలపై నిర్వహించిన ఇందిరమ్మ కమిటీలో మాజీ ప్రజా ప్రతినిధులకు, రాజకీయ పార్టీల నాయకులకు కనీస సమాచారం ఇవ్వకుండా సమావేశం నిర్వహించడం ఏమిటని మండిపడ్డారు. కమిషనర్ ఇలాంటి ఏకపక్ష నిర్ణయాలు సరైనవి కావని, సమిష్టిగా కృషి చేసినప్పుడే అభివృద్ధి సాధ్యమైతుందని అన్నారు.

# దోర్నాల్ పల్లిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత...



**దోమ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21):** దోమ మండల పరిధిలో ని దోర్నాలపల్లి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు మంగలి సరస్వతి హరిజన్ బసప్ప కు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్, దామోదర్ రెడ్డి, మాజీ సర్పంచ్ యాదయ్య, వెంకటరెడ్డి,నాగేందర్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ధరణి వల్ల నష్టపోయిన రైతుల కోసం తీసుకొచ్చిందే

# భూభారతి చట్టం 2025

**: పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి**

- ధరణిలోని సమస్యలను తొలగించి రైతులకు ఉపయోగపడేలా ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టం- 2025 తీసుకువచ్చింది : జిల్లా కలెక్టర్ గౌతం పొట్రు
- అన్ని భూముల వివరాలు ఒకే చోట పదిలం
- ఇకపై ప్రతీ గ్రామానికి ఓ విలేజ్ అకౌంట్
- నూతన చట్టం భూ భారతితో కొత్త నిబంధన
- గ్రామానికో రెవెన్యూ ఖాతా
- నిబంధన తీసుకువచ్చిన రాష్ట్ర ప్రభుత్వం
- రెండింట వివరాలు నమోదు
- చెరువులు మాయం కాకుండా ఉండేందుకు రిజిస్టర్




ప్రతీ రైతుకు ఒక భూమి ఖాతా ఉన్నట్లే.. ప్రతీ వ్యక్తికి ఒక ఆధార్ ఉన్నట్లే.. ఇకపై ప్రతీ గ్రామానికో రెవెన్యూ ఖాతా (విలేజ్ అకౌంట్) నిర్వహించేలా ప్రభుత్వం నూతన చట్టం భూ భారతిలో నిబంధన తీసుకొచ్చింది. ధరణికి ముందు 32 కాలమ్లతో పహాణీ నిర్వహణ ఉండేది. ఆ తర్వాత ఆర్వోఆర్ - 2020తో అది కాస్తా రద్దయింది. రద్దు చేసిన తర్వాత ఒకే కాలమ్ పహాణీ ఏర్పాటు చేశారు. చేతిరాతతో రాసే దస్త్రాలకు బదులు అన్నీ ఆన్లైన్ చేశారు. దీంతో ముద్రణ ప్రతులు అందుబాటులో లేవు. తాజాగా ప్రతీ గ్రామానికి ఒక ఖాతా ఉండేలా ఆర్వోఆర్-2025 చట్టం వీలు కల్పిస్తోంది. ఈ చట్టం వల్ల గ్రామంలోని అన్ని రకాల భూముల వివరాలు ఒకేచోట పదిలం కానున్నాయి.

**మేడ్చల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21) :**
ప్రతీ రైతుకు ఒక భూమి ఖాతా ఉన్నట్లే, ప్రతి వ్యక్తికి ఒక ఆధార్ ఉన్నట్లే, ఇకపై ప్రతి గ్రామానికో రెవెన్యూ ఖాతా (విలేజ్ అకౌంట్) నిర్వహించేలా ప్రభుత్వం కొత్త చట్టం భూ భారతిలో నిబంధన తీసుకొచ్చింది. ధరణికి ముందు 32 కాలమ్ లతో పహాణీ నిర్వహణ ఉండేది. ఆ తర్వాత ఆర్వోఆర్-2020తో అది కాస్త రద్దయ్యింది. రద్దు చేసిన తర్వాత ఒకే కాలమ్తో పహాణీ ఏర్పాటు చేశారు. చేతి రాతతో రాసే దస్త్రాలకు బదులు అన్నీ ఆన్లైన్ చేసేశారు. దీంతో ముద్రణ ప్రతులు అందుబాటులో లేవు. తాజాగా ప్రతిగ్రామానికి ఒక ఖాతా ఉండేలా ఆర్వోఆర్-2025 చట్టం వీలు కల్పిస్తోంది. ఈ చట్టం వల్ల గ్రామంలోని అన్ని రకాల భూముల వివరాలు ఒకేచోట పదిలం కానున్నాయి. గ్రామ ఖాతాను నిర్వహించేందుకు వచ్చే నెలలో గ్రామ పరిపాలన అధికారులను రాష్ట్ర ప్రభుత్వం నియమించనుంది. 2014కు పూర్వం గ్రామాల్లో రెవెన్యూ శాఖ ఏటా జమాబందీ నిర్వహించేది. వీఆర్వో, వీఆర్ఎలు నమోదు చేసిన మార్పులను పహాణీల్లోని సమాచారంతో పోల్చి తహసీల్దార్ కార్యాలయానికి నివేదించేవారు. ఆ సమాచారాన్ని రెవెన్యూ మాతృ రికార్డు-1బిలో నమోదు చేసేవారు. కానీ 2014 తర్వాత జమాబందీ, పహాణీ నమోదు తదితర ప్రక్రియలు నిలిచిపోయాయి.

**రెండింట వివరాలు నమోదు :**




సమావేశంలో మాట్లాడుతున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

కొత్త చట్టంలోని సెక్షన్ 13(12) ద్వారా గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణకు వీలు కల్పించింది. దీని ప్రకారం గ్రామ పహాణీ, ప్రభుత్వ భూముల రిజిస్టర్, మార్పుల రిజిస్టర్, నీటి వనరుల రిజిస్టర్లను ప్రత్యేకంగా నిర్వహిస్తారు. అలాగే ఆర్వోఆర్ లోని వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయనున్నారు. సాగు భూముల రిజిస్ట్రేషన్తో పాటు మ్యుటేషన్ జరిగిన ప్రతిసారి ఆన్లైన్లో గ్రామ రికార్డుల్లోనూ మార్పులు జరుగుతాయి. ఈ వివరాలన్నింటినీ ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న ముద్రిస్తారు. ఆన్లైన్లోనే కాకుండా ముద్రిత దస్త్రాలు కూడా అందుబాటులో ఉండనున్నాయి.

**చెరువులు మాయం కాకుండా ఉండేందుకు రిజిస్టర్ :**
రాష్ట్రంలో చెరువులు, కుంటలకు చెందిన భూములు ఎలాంటి కబ్జాకు గురికాకుండా ఉండేందుకు ఏటా ఒక రిజిస్టర్ ను నిర్వహిస్తారు. అందులో విస్తీర్ణం, ఎఫ్టిఎల్, బఫర్ జోన్ ప్రాంతాలు, ఆయకట్టు, సాగునీటి కాలువలు, చెరువులు లేదా కుంటలోకి నీటిని తెచ్చే కాలువల వివరాలనూ నమోదు చేస్తారు. ఆన్లైన్లోనూ ఈ వివరాలు అందుబాటులో ఉంటాయి. దీనివల్ల కబ్జా జరిగితే పాత రికార్డుల ఆధారంగా చర్యలు తీసుకోవచ్చని అధికారులు చెబుతున్నారు.

***ధరణి వల్ల నష్టపోయిన రైతుల కోసం తీసుకొచ్చిందే భూభారతి చట్టం 2025 : పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి***
ధరణి సమస్యలను, దాని వల్ల నష్టపోయిన రైతులకు మేలు చేయాలనే సదుద్దేశంతో భూ భారతి చట్టం తీసుకువచ్చినట్లు తెలిపారు. మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని అత్వెల్లిలో గల జీఎన్ఆర్ కన్వెన్షన్ లో సోమవారం సాయంత్రం భూ భారతి చట్టం-2025పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పొట్రు స్వాగతోపన్యాసం చేసిన అనంతరం ధరణిలోని సమస్యలను తొలగించి రైతులకు ఉపయోగపడేలా ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టం- 2025 తీసుకువచ్చింది అని అన్నారు. అనంతరం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ధరణి వల్ల రైతులు చాలా ఇబ్బందులు పడ్డారు. నాలుగు గోడల మధ్య నలుగురు కలిసి ధరణిని తీసుకొచ్చారని, రైతుల సమక్షంలో రైతులకు ఉపయోగపడేలా ధరణిని తీసుకువచ్చుంటే బాగుండదని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక భూ భారతి తీసుకువచ్చామన్నారు. భూ భారతి చట్టం కోసం అసెంబ్లీలో బిల్లు పెడితే దానిని అడ్డుకునేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాద్ధాంతాలు చేశారని తెలిపారు.

**భూభారతి చట్టం 2025 కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు :**
ఈ భూ భారతి అవగాహన కార్యక్రమంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గౌతం పొట్రు, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ వజ్రేష్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్, గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ ఇంచార్జి తహసీల్దార్ సునీల్ కుమార్, ఆర్ఐ కుమార్, పూడూరు సొసైటి చైర్మన్ సుధాకర్ రెడ్డి, మేడ్చల్ సొసైటి చైర్మన్ రణదీప్ రెడ్డి, డబిల్ పూర్ సొసైటి చైర్మన్ సద్ది సురేష్ రెడ్డి, మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమణారెడ్డి, మేడ్చల్ పురపాలక సంఘం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బడిబాట.

**దోమ, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 21):**



దోమ మండల పరిధిలోని మోత్కూర్ ఎంపీపీస్ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బడిబాట కార్యక్రమంలో భాగంగా కరపత్రాలు పంపిణీ, ర్యాలీ తీయడం జరిగింది. ఇందులో భాగంగా మండల విద్యాధికారి వెంకట్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుండి మన ప్రభుత్వ పాఠశాలలో ఫ్రీ ప్రైమరీ నర్సరీ ఎల్ కె జి, యు కె జి, తరగతులు కూడా ప్రారంభమవుతున్నది. పూర్తిగా ఇంగ్లీష్ మీడియం లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన, ప్రాజెక్టర్ సహాయంతో డిజిటల్ బోధన కూడా చేయబడుతుంది. ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత ఏకరుప దుస్తులు వాతావరణం ఆనందకరమైన బోధనాభ్యసన మన ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే సాధ్యమని తెలియజేశారు. ఈ బడిబాట కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. పాండు, ఏ ఏ పీ సి సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయుల బృందం, పాల్గొనడం జరిగింది.

## రెండు బైకులు ఢీ ...

**పెద్దేముల్, మేజర్ న్యూస్(ఎప్రిల్ 21):**

### ముగ్గురికి తీవ్ర గాయాలు

### - హైద్రాబాద్ కు రిఫర్





ఎదు రెదురుగా వస్తున్న రెండు బైకులు డీ కొని , ముగ్గరికి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం సాయంత్రం పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిదిలో చోటుచేసుకుంది. సంఘటనకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దేముల్ మండల నాగులపల్లి గ్రామానికి చెందిన ఎనుకపల్లి మహేష్రెడ్డి, దోమ నర్సింహ, కుర్వ నవీన్లు నాగులపల్లి నుండి పెద్దేముల్కు బైకుపై వస్తున్నారు. పెద్దేముల్ నుండి బైకు పై నాగులపల్లి వస్తున్న నాగరాజు ఎదు రెదురుగా వస్తున్న రెండు బైకులు పెద్దేముల్ మండల గోపాల్ పూర్ గ్రామ శివారులోని ధర్మీచెట్టు దగ్గర రెండు బైకులు ఢీ కొన్నాయి. దీంతో ముగ్గరికి తీవ్ర గాయాలు కావడంతో వెంటనే తాండూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. సమయానికి పెద్దేముల్ 108 అంబులెన్స్ రాకపోవడంతో విరంచీ హైద్రాబాద్ ఆసుపత్రి అంబులెన్స్లో నాగరాజును సమాచారం తెలియడంతో వెంటనే వైద్య చికిత్స నిమిత్తం తాండూరు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పోందుతు నాగరాజు, మహేష్రెడ్డి, నర్సింహలను హైద్రాబాద్ కు తరలించినట్లు కుటుంబ సభ్యుల ద్వార సమాచారం తెలిసింది.

## స్మార్ట్ పాయింట్ లో కాలం చెల్లిన ఆహార పదార్థలు విక్రయం

**వికారాబాద్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21):**




వికారాబాద్ పట్టణంలోని స్మార్ట్ పాయింట్ సూపర్ మార్కెట్లో గడువు ముగిసిన స్నాక్స్ ఐటమ్ కస్టమర్ కు అమ్మడంతో చిన్నారులు అస్వస్థతకు గురయ్యారు దింతో చిన్నారి కుటుంబ సభ్యులు ఆందోళ వ్యక్తం చేసారు. గంగారాం చెందిన ఫిరోజ్ స్మార్ట్ పాయింట్ లో స్నాక్స్ కొనుగోలు చేయగా అది తిన్నచిన్నారులు అస్వస్థకు గురయ్యారు. వెంటనే కస్టమర్ సూపర్ మార్కెట్ కు చేరుకొని నిర్వాహకులను నిలదీయగా అప్పుడప్పుడు ఇలాంటివి జరగడం సహజమని నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చారు. ఇట్టి విషయంపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కస్టమర్ డిమాండ్ చేశారు.

# అక్కాచెల్లెళ్ల ఆలోచన.. పరిమళించిన సేవాతత్వం ..!

## ▶▶ ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థినుల చేయూత

## ▶▶ పాకెట్ మనీతో వాటర్ ఫిల్టర్ ప్లాంట్ ఏర్పాటు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 21): వారిద్దరూ సొంతం అక్కా చెల్లెల్లు.. వారింకా విద్యనభ్యసిస్తున్న విద్యార్థినులే...ఒకరు బీటెక్ చదువుతుండగా మరొకరు ఇంర్మీడియట్ చదువుకుంటున్నారు. చిన్న వయస్సు వారయినా వారి ఆలోచన తీరు అందరికీ ఆదర్శం. పిల్లలకు ఇంట్లో తల్లితండ్రులు పాకెట్ మనీగా ఇచ్చే డబ్బును విచ్చల విడిగా ఖర్చు చేసుకునే రోజులివి. కానీ అలా చేయకుండా తమ వద్ద ఉన్న పాకెట్ మనీని పోగు చేసి వారు మంచి పనుల కోసం ఖర్చు చేయాలనుకున్నారు. అలా పోగు చేసుకున్న డబ్బులతో పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాలలో తాగునీటి సౌకర్యం కోసం ఏకంగా వాటర్ ఫిల్టర్ ప్లాంట్ ఏర్పాటుచేసి అందరి మన్ననలు పొందారు. కేశంపేట మండలం నిర్దవెల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో వాట ర్ ప్లాంట్ ఏర్పాటు అవసరం. ఈ విషయాన్ని గ్రామానికి చెందిన షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరక్టర్ చెదురువెల్లి భాస్కర్ గౌడ్ ద్వారా సమాచారం తెలుసుకున్న విద్యార్థినులు తమ దాతృత్వం, సేవాగుణాన్ని చాటుకున్నారు. హైదరాబాద్‌లో నివాసం ఉంటూ వీఎన్ఆర్ విజెఐటిలో బీటెక్ చదువుకుంటున్న చలసాని ప్రతీక, శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న చలసాని హన్సిక ఇద్దరి అక్కా చెల్లెలి ఆలోచన విదానం అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది. ఇంట్లో వారికి తల్లితండ్రులు ప్రతి నెలా ఇచ్చే పాకెట్ మనీని పొదుపుగా వాడుకుంటూ మిగిలిన వాటితో ఏదైనా సేవాకార్యక్రమం చేయాలనుకున్నారు. అలా అనుకున్నదే తడవుగా ప్రతి నెల ఒక్కో రూపాయి పోగుచేసి రు. 50 వేల వరకు పాకెట్ మనీని జమచేశారు. ఇదే సమయంలో కేశంపేట మండలం నిర్దవెల్లి గ్రామానికి చెందిన బాస్కర్‌గౌడ్ ద్వారా గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తే విద్యార్థులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని తెలుసుకున్నారు. వెంటనే వారి వద్ద ఉన్న రు. 50 వేలతో నిర్దవెల్లి గ్రామ పాఠశాలలో వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేశారు.

**వారి ఆలోచన అందరికీ స్ఫూర్తి – కేశంపేట సిఐ నరహరి**

ఇంటిలో విద్యార్థినిల ఖర్చుల కోసం ఇచ్చిన డబ్బును వృదాగా వాడకుండా మంచి కార్యక్రమాలకు ఉపయోగించాలనే ఆలోచన అక్కాచెల్లెలయిన ప్రతీక, హన్సికలకు రావడం ఎంతో గొప్ప విషయమని కేశంపేట సిఐ నరహరి అన్నారు.



సోమవారం కేశంపేట మండలం నిర్దవెల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులలైన అక్కాచెల్లెల్ల ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయస్సులో సమాజసేవ చేయాలనే ఉద్దేశ్యం ప్రతీక, హన్సికలకు కలగడం మంచి పరిణామం అన్నారు. ప్రతి ఒక్కరు సమాజంలో ఇతరులకు సేవ చేయాలనే దృక్పదాన్ని కలిగి ఉన్నప్పుడు మెరుగైన సమాజనిర్మాణం జరుగుతుందనన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు పరిశుద్ధమైన తాగునీటిని అందిచాలని వారు అందించిన సహకారం ఆదర్శనీయమన్నారు. విద్యార్థి దశలోనే అక్కాచెల్లెల్ల ఆలోచన ఇలా ఉంటే భవిష్యత్‌లో వారు ఉన్నత స్థానాలను అందుకున్న తరువాత సమాజానికి వారి ద్వారా ఎంతో మేలు జరుగుతుందన్నారు. వారు చేసిన మంచి పనిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు, యువకులు ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ప్రత్యేకంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి, ఏఎంసి డైరక్టర్ భాస్కర్ గౌడ్, పాఠశాల కమిటీ మాజీ చైర్మెన్ నాగరాజు, పూర్వ విద్యార్థి మధుసుదన్ రెడ్డి, విజయ్, ఉపాధ్యాయులు కరుణాకర్ గగౌడ్, కృష్ణారెడ్డి, లత, భూదేవి, గంగమ్మ, సుమలత, అరుణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీశైలం, దిద్దెల జంగయ్య, దిద్దెల ముత్యాలు, మాజీ ఉప సర్పంచ్‌లు పల్లాటి కృష్ణయ్య, ఖాజాపాషా, సిలివేరు మల్లయ్య, మాజీ ఎంపిటిసి పల్లాటి సురేందర్, రాజేందర్, ఫిరోజ్, రామకృష్ణ, బద్క మల్లయ్య, యూసుఫ్, శేఖర్, జంగయ్య, మల్లేష్, చెన్నయ్య, వెంకటేశ్, ఆకుల శ్రీశైలం, శ్రీను గ్రామస్థులు పాల్గొన్నారు.




# ఈ నెల 27న మాడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 21): తెలంగాణ ఆదర్శ పాఠశాల 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఈ నెల 27 న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ విష్ణుప్రియ సోమవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. 6 వ తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు 7 వ తరగతి నుండి 10వ తరగతిలో ఖాళీ సీట్లకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పరీక్షలు ఉంటాయి. పరీక్షకు సంబంధించి హాల్ టికెట్లు ఈ నెల 21 నుండి ఆన్‌లైన్లో డౌన్‌లోడ్ చేసుకుకోవాలని ప్రిన్సిపల్ సూచించారు. విద్యార్థులు పరీక్ష సమయానికి 45 నిమిషాల ముందు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, హాల్ టి కెట్, ప్యాడ్, బాల్‌పెన్నులు,వాటర్ బాటిల్ వెంట తీసుకురావాలని తెలిపారు. పాఠశాలలో చేరుటకు మార్చి 20 వరకు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మాత్రమే హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

# ప్రభుత్వ పథకాలు అధికారుల ద్వారానే అందించాలి

## ★ఆర్డీవోకు వినతిపత్రం అందించిన నాయకులు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 21): ప్రభుత్వం ప్రజలకు అందించే ఎటువంటి సంక్షేమ పథకాలైన అధికారుల ద్వారానే అందించాలని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డికి నాయకులు వినతిపత్రం అందించారు. సోమవారం కందుకూరు రెవెన్యూ డివిజన్ కార్యాయలంలో వివిధ రాజకీయ పార్టీల మాజీ ప్రజాప్రతి నిధులు వినతిపత్రం అందిస్తూ రాజకీయాలకు తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందించే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆర్డీవోను కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉన్ని వెంకటయ్య, మాజీ ఉపసర్పంచ్‌లు బుడ్డీరపు శ్రీనివాస్, ఉన్ని సాయిలు, మిద్దె యాదయ్య, మాజీ వార్డు సభ్యులు ఇంద్రకంటి రవీందర్‌గౌడ్,బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లి ఈదురుగాలితో కురిసిన వర్షం...



శంకర్పల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21) శంకర్పల్లి మున్సిపల్ పరిధిలో ఎదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఎదురుగాలులు తీవ్రంగా వీయడంతో కొద్దిసేపు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. శంకర్పల్లి పట్టణ కేంద్రంలో సంగారెడ్డి మెయిన్ రోడ్ లో ఓ భవనం పై ఎం ఎస్ ఆర్ ఆడ్ ఏజెన్సీ వారు అక్రమంగా ఏర్పాటుచేసిన హోర్డింగు నేల కూలింది. హోర్డింగు నేలకూలడంతో చుట్టుప్రక్కల ఉన్న ఇండ్లలోని ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ఆ సమయంలో భవనం కింద రోడ్డుపై ఎవరూ లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న మున్సిపల్ కమిషనర్ యోగేష్ వెంటనే అక్కడికి వెళ్లి నేలకూలిన హోర్డింగు ను పరిశీలించారు. ఈనెల 5వ తేదీన సూర్య దినపత్రికలో అక్రమ హోర్డింగులు నిర్మాణం పేరుతో

**- కూలిన అక్రమ హోర్డింగులు**

**- టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరు శూన్యం**

**- జాడలేని టౌన్ ప్లానింగ్ అధికారి**

కథనం వచ్చిన, టౌన్ ప్లానింగ్ అధికారి మాత్రం తనకేమీ పట్టనట్లు వ్యవహరించారు. శంకర్పల్లి పట్టణ కేంద్రంలో సుమారు 39 హోర్డింగులు ఉండగా, సుమారు 31 హోర్డింగులకే అనుమతులు ఉన్నాయి. అనుమతులు లేకుండా ఆడ్ ఏజెన్సీ వారు హోర్డింగులు నిర్మిస్తున్న, టౌన్ ప్లానింగ్ అధికారి మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. తమ జేబులు నింపితే చాలు, ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేసుకోవచ్చని టౌన్ ప్లానింగ్ అధికారుల వ్యవహారం నడుస్తుంది. శంకర్పల్లి పట్టణ కేంద్రంలో ఎన్నో అక్రమ భవనాలు నిర్మిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం తమ చేతులు తడుపుకొని ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు. బుల్కాపూర్ నుండి మోకిలా కు వెళ్లే ప్రధాన రహదారిలో 111 జీవోలో ఇష్టానుసారం కొన్నింటికి ఇంటి నెంబర్లు కేటాయించి, అక్రమ కట్టడాలకు అండగా నిలుస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని టౌన్ ప్లానింగ్ అధికారిపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారి వారానికి రెండు రోజులు శంకర్పల్లికి రావాల్సి ఉండగా, టౌన్ ప్లానింగ్ అధికారి మాత్రం ఎప్పుడు అందు బాటులో ఉండటం లేదని విమర్శలు విని పిసు _న్నాయి. ఇప్పట ికైనా సంబంధిత అధి కారులు జోక్యం చేసుకొని అక్రమంగా నిర్మిస్తున్న హోర్డింగులు,



అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

**అనుమతులు లేని హోర్డింగ్ ఏజెన్సీ, భవనాల యజమానులపై చర్యలు తీసుకుంటాం...... మున్సిపల్ కమిషనర్ యోగేష్.....**

అక్రమంగా అనుమతులు లేకుండా హోర్డింగులు నిర్మించిన యాడ్ ఏజెన్సీ వారిపై మరియు భవనాల యజమానులపై చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ యోగేష్ అన్నారు. వారికి వెంటనే నోటీసులు అందజేసి, అనుమతులు లేని హోర్డింగుల ను తొలగిస్తామని తెలిపారు.

# మత్తు కోసం డ్రగ్స్ తీసుకున్న విద్యార్థులు

**ఒకరి మృతి, మరో ఇద్దరీ పరిస్థితి విషమం**

**బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21):డ్రగ్స్ కు అలవాటు పడి యువకులు తమ ప్రాణాలనే పోగొట్టుకుంటున్నారు. డ్రగ్స్ గంజాయి లాంటి మత్తు పదార్థాలను వాడటం, అమ్మడం నిషేధం అని తెలిసిన, యువతి, యువకులు డ్రగ్స్ కు అలవాటు పడి తమ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలు వాడిన కఠినమైన చట్టాలు ఉపయోగించిన, పోలీసులు ఎంత కట్టడి చేసిన యువత మారడం లేదు.అయితే ఇలాంటి ఘటనే బాలాపూర్ ప్రాంతంలో చోటుచేసుకుంది. ముగ్గురు విద్యార్థులు డ్రగ్స్ ఇంజక్షన్ తీసుకొని, ఓ విద్యార్థి మృతి చెందగా, మరో ఇద్దరు విద్యార్థుల పరిస్థితి విషమించడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. బాలాపూర్ ఇన్స్పెక్టర్ ఎం సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం సుల్తాన్ పూర్ కు చెందిన మొహమ్మద్ అబ్దుల్ నాసిర్(17) ఇంటర్ మొదటి సంవత్సరం ఏంఎస్ కాలేజీలో చదువుతున్నాడు. అదే ప్రాంతానికి చెందిన షాబాజ్(22), మరో 17 సంవత్సరాల మైనర్ యువకుడు, ముగ్గురు స్నేహితులు, మత్తు కోసం డ్రగ్స్ కు అలవాటు పడ్డారు.ఈ క్రమంలో షాహిన్ నగర్ కు చెందిన సాహిల్ (22) వద్ద గుర్తు తెలియని డ్రగ్స్ మాత్రలు, ఇంజక్షన్లు కొనుగోలు చేసేవారు. సాహిల్ వారిని నిర్మానుష ప్రాంతానికి తీసుకువెళ్లి మత్తు ఇంజక్షన్లు ఎక్కించేవాడు. అయితే ఈ నెల 17న నాసిర్, సాహిల్ వద్ద మత్తుకు సంబంధించిన టాబ్లెట్లను, ఇంజక్షన్ లను కొనుగోలు చేసిన నాసిర్, షాబాజ్, మరో యువకుడు కలిసి సాహిల్ తో నిర్మానుష ప్రాంతానికి వెళ్లారు. సాహిల్ ముగ్గురు యువకులకు మత్తు ఇంజక్షన్లను ఇచ్చాడు. దీంతో ముగ్గురు యువకులు కళ్ళు తిరిగి స్పృహ కోల్పోయి, అపస్మారక స్థితికి వెళ్లారు. పరిస్థితి విషమించడంతో నాసిర్ ను ఉస్మాని ఆసుపత్రికి తరలించగా, షాబాజ్, మరో యువకుడిని ఓవైసీ ఆస్పత్రికి తరలించారు. ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నాసిర్ ఆదివారం రాత్రి మృతి చెందాడు. ఓవైసీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మరో ఇద్దరీ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు బాలాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. అయితే డ్రగ్స్ ఇంజక్షన్లలో ఓవర్ డోస్ ఉన్నందుకే నాసిర్ మృతి చెంది ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అసలు సాహిల్ డ్రగ్స్ పేరుతో ఏ మాత్రలు, ఇంజక్షన్లు విక్రయిస్తున్నాడు. ఎంతమంది అతని దగ్గర కొనుగోలు చేశారో అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కేకే నగర్ ఫేస్ 2 లో డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్‌కుమార్




గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 21): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని కేకే నగర్ ఫేస్ 2 ప్రధాన కూడలిలో మురుగునీరు పొంగిపొర్లుతుండటంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్‌కుమార్ అన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని కార్పోరేషన్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్పందించిన కమిషనర్ డ్రైనేజీ శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేస్తున్నట్లు వెల్లడించారు. ఏ సమస్య ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భోగాల శ్రీనివాస్, మదర్ తదితరులు పాల్గొన్నారు.

## చాలా కాలం తర్వాత ఎఫ్ఎంసి ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం

**- సెంట్రల్ చర్చ్ జిల్లా అధికారి రెవరెండ్ విజయ రావు**

**-ఆటలు మానసిక ఉల్లాసాని శారీరిక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయి....**

**-టిపిసిసి సభ్యులు షాబాద్ దర్శన్**



మొయినాబాద్ మేజర్ న్యూస్ ఏప్రిల్ 21) ప్రతి సంవత్సరం ఈస్టర్ పండుగను పురస్కరించుకొని ఎఫ్ ఎం సి యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని మొయినాబాద్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చ్ జిల్లా అధికారి విజయరావు టీపీసీసీ సభ్యులు షాబాద్ దర్శన్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా కంటే ముందు ప్రతి సంవత్సరం వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించేవారు కానీ కరోనా తర్వాత ఇంతవరకు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించలేకపోయారు మళ్లీ ఇప్పుడు ఎఫ్ఎంసి ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని మెథడిస్ట్ సెంట్రల్ చర్చిలో పూర్వ వైభవం సంతరించుకుంటున్నట్టు అనిపిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు ఇలాంటి ఆటల పోటీలు నిర్వహించడంతో గ్రామంలోని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఆటలపై ఆసక్తి కనపరుస్తారన్నారు దాంతోపాటు ఆటల్లో పాల్గొన్న వారికి మానసిక ఉల్లాసం శారీరిక దారుఢ్యం కలిగి ఉంటారని వారు పేర్కొన్నారు టోర్నమెంట్లో గెలుపొందిన విజేతలు విన్నర్ టీం రైసజర్స్ కి మొదటి బహుమతి రన్నర్ టీం జుడహిట్స్ కు రెండో బహుమతి అందజేశారు ఈ కార్యక్రమంలో పాస్టర్ అభినవ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు షాబాద్ ప్రవీణ్ టిఆర్ఎస్ మండల యూత్ ప్రెసిడెంట్ పూసల పరమేష్ మాజీ వార్డు సభ్యులు కే శ్రీనివాస్ డి చంద్రబాబు డి వరప్రసాద్ జి శ్రీకాంత్ ఎస్ రాజకుమార్ కొండల్ ప్రవీణ్ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని కాపాడుకుందాం



మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21)ః ఏఐసిసి పిలుపు మేరకు టిపిసిసి సహకారంతో మణికొండ మున్సిపల్‌లోని జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని మున్సిపల్ కాంగ్రెస్ ప్రసిడెంట్ మెరుగు జితెందర్ ఆద్వర్యంలో నిర్వహించగా స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి నరేందర్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని ర క్షించాలని, అంబేద్కర్ ఆశయాలను సాధించాలని నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ మల్లేష్, రామక్రి ష్ణారెడ్డి, యాలల నరేష్, మాజీ కౌన్సిలర్ కొంగండ లక్ష్మీనారాయణ, ముత్యాలు, పురుషోత్తం, తాజుద్దిన్, శ్రీరాములు, వర్కింగ్ ప్రసిడెంట్ కిరణ్, యూత్ అధ్యక్షులు కస్తూరి సతీష్, మైనార్టి అధ్యక్షులు షేక్ హాజీ, మార్కెట్ కమిటి డైరె క్టర్లు కుమార్, బాల్‌రెడ్డి, లక్ష్మీశ్రీ, నాయకులు ఏరోళ్ల రాజు, రవికాంత్, పాపం రమేష్, రవికాంత్ శ్రీనివాస్‌రెడ్డి, ఇందిరా, ప్రభావతి, సావిత్రి, పద్మావతి, లక్ష్మణ్, కస్తూరి పవన్, కస్తూరి భరద్వాజ్, నాగరాజు, విజయ్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే నెం.1 స్థానంలో నిలిపిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ : ఎమ్మెల్యే వివేకానంద



దుండిగల్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెం.1 స్థానంలో నిలిపిన ఏకైక పార్టీ బిఆర్ఎస్, ఏకైక నాయకులు కేసీఆర్ అని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఈనెల 27వ తేదిన వరంగల్ లో నిర్వహించే వేడుకల సన్నాహక సమావేశంలో భాగంగా సోమవారం 125 – గాజుల రామారం డివిజన్ యండమూరి ఎంక్లేవ్ నందు నిర్వహించిన నాయకుల, కార్యకర్తల సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ అభివృాఎద్ధికి నోచుకోకుండా అడుగడుగునా వివక్షణకు గురైన తెలంగాణ ప్రాంతాన్ని స్వరాష్ట్ర సాధన ద్వారానే అభివృాఎద్ధి సాధ్యమని నమ్మి 2001 లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని ఏర్పాటుచేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెం.1 స్థాయిలో నిలిపిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని, తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ రాష్ట్రంగా మార్చిన నాయకులు అధినేత కేసీఆర్ అని అన్నారు. ఇంతటి ఘనతను సాధించిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నుండి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లి మన బలాన్ని చాటాలి. ఎందుకు గాను అవసరమైన అన్ని ఏర్పాట్లను నాయకులు కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ భారీ సంఖ్యలో తరలి వెళ్లాలన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న మహిళా కానిస్టేబుల్

**"నాగోల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నది"**





బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 21): రాచకొండ కమిషనరేట్ మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆత్మహత్య చేసుకున్న మహిళ సంఘటన చోటుచేసుకుంది. ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న సంఘటనను రాచకొండ కమిషనరేట్ మీర్ పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వివరించిన వివరాల్లోకి వెళితే... నాగోల్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ ఆకుల దీపిక(38) హస్తినాపురం టీచర్స్ కాలనీలో నివాసం ఉంటున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నారనీ భర్త రవికుమార్ పిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు ఉస్మానియాకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# విద్యాశాఖ మంత్రిని కేటాయించాలి

హయత్ నగర్, మేజర్ న్యూస్: విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని ఎస్ ఎఫ్ ఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్ మాట్లాడుతూ అబ్దుల్లపూర్ ప్రజా సంఘాల కార్యాలయంలో నూతన ఎస్ఎఫ్ఐ మండల కమిటీ 11 మందితో ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా గుండె శివకుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని విద్యారంగంలో అనేక సమస్యలు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ అధీనంలో విద్యా విధానం ఉండాలన్నారు. అనంతరం మండల కమిటీ 11 మందితో ఎన్నుకోగా, మండల అధ్యక్షుడు ప్రణయ్, కార్యదర్శిగా ఫారుక్ పాష, ఉపాధ్యక్షుడు హరిష్, సహాయ కార్యదర్శిగా రిత్విక్, మిగతా వారిని సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

# వేసవి నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలి

## మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 21): మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పలు అధికారులతో వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని సబితా రెడ్డి సమీక్ష సమావేశంలో సూచించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలకు తాగునీటి కష్టాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో సమీక్ష సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మున్సిపల్ కమిషనర్ డి ఈ లకు పలు సూచనలు చేశారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని డ్రైనేజీలు బ్లాక్ కాకుండా చూడాలని రోడ్లపై ఉన్న ప్యాచ్ వర్క్ చేసి ట్రాఫిక్ అంతరాయం కలవకుండా చూడాలని ఆదేశించారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని మూడు చెరువుల చుట్టూ వీధిలైట్లు ఏర్పాటు చేయాలని వాటి నిర్వహణ కొరకు సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. మూడు చెరువులలో పేరుకుపోయిన గుర్రపు డెక్కన్ తీసివేసి చెరువుల సుందరీకరణలో భాగంగా పరిశుభ్రంగా ఉండేటట్టు చూసుకోవాలని ఆమె అన్నారు. ముఖ్యంగా చందన చెరువు వద్ద నూతన టాయిలెట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న టాయిలెట్స్ అన్నింటిని మరమ్మత్తు చేసి ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు చూడాలని ఆదేశించారు. బాలాపూర్ సెంటర్ వద్ద ఉన్న లేబర్ అడ్డాను స్ట్రీట్ వండర్స్ షెడ్డు వద్దకు తరలించాలని అన్నారు. మీర్ పేట్ రైతు బజార్ పక్కన ఉన్న స్ట్రీట్ వెండర్ షేడ్స్ ఆక్షన్ ద్వారా లబ్ధిదారులకు అలాట్ చేయాలని కోరారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని రాబోవు వర్షాకాలం ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ అలసత్వం ప్రదర్శించవద్దని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జ్ఞానేశ్వర్, ఆర్వో, మేనేజర్, డి ఈ, ఏ ఈ లు వివిధ శాఖల వారు ఉన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం

- గులాబీ జెండానే తెలంగాణకు బాసట..
- వరంగల్లు గడ్డమీద ఎగరాలి స్వాభిమాన బావుట
- శంషాబాద్ కార్యకర్తల సమావేశంలో పట్లోళ్ల కార్తీక్ రెడ్డి





శంషాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21) : శంషాబాద్ మున్సిపాలిటీలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఈనెల అంటే ఏప్రిల్ 27వ తారీకు వరంగల్లో జరగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు వేలాదిగా తరలి వెళ్లి సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తూ పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ 25 సంవత్సరాల రజతోత్సవము సందర్భముగా కేసీఆర్ పాలనే బెస్ట్ దశాబ్దంలో మారిన తెలంగాణలోని గ్రామాల రూపురేఖలు అని కొనియాడుతూ వాటి గురించి వివరంగా తెలియజేశారు. పదేండ్లపాటు పరుగులు పెట్టిన రాష్ట్ర ఆర్థిక రంగం, జీఎస్డీపీ, తలసరి, జీఎస్టీ వసూళ్లలో గణనీయ వృద్ధి, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఆర్థికం ఆగమాగం, 16 నెలల కాలంలో తగ్గిన ప్రజల కొనుగోలు శక్తి రవాణా శాఖ ఆదాయం పడిపోవడమే నిదర్శనం ఉమ్మడి పాలనలో దగాపడిన తెలంగాణ పదేండ్ల కేసీఆర్ హయాంలో ధనిక రాష్ట్రంగా విరాజిల్లింది. ఆర్థిక, సామాజిక, సంక్షేమ రంగాల్లో కొత్త శిఖరాలను అధిరోహించింది. అయితే, ఏదో శాపం తగిలినట్టు కేవలం 16 నెలల్లోనే మారిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో సంక్షేమంతో పాటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులూ తలకిందులయ్యాయి. జీఎస్డీపీ, తలసరి ఆదాయంలో జీఎస్టీ వసూళ్లలో దేశానికే తలమానికంగా నిలిచిన ఒకప్పటి తెలంగాణ ఇప్పుడు వెలవెలబోతున్నది. చేతిలో పైసల్లేక ప్రజల కొనుగోలు శక్తి అధఃపాతాళానికి పడిపోయింది. మొత్తంగా రాష్ట్ర ఆర్థికరంగం అతలాకుతలమయ్యింది. అందుకే, తెలంగాణలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంతో పోల్చితే గత కేసీఆర్ పాలనే బాగున్నదని అన్నారు. ఈ కార్యకర్తల సమావేశానికి శంషాబాద్ మున్సిపల్, మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మలో పాల్గొన్న టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21): కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మండ్లి రాములు మాతృమూర్తి జంగమ్మ ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మండలంలోని శంకర్ కొండ తండాలో జంగమ్మ దశదినకర్మ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్- టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై జంగమ్మచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా మండలంలో ని కొత్త కుంట తండా కు చెందిన శంకర్ నాయక్ అనే రైతు తన మేకలను పొలంలో మేపుతుండగా ఈనెల 20న కురిసిన అకాల వర్షానికి పిడుగు పడి మేకలు మృతి చెందాయి బాధిత రైతుకు ఆర్థిక సాయం అందజేశారు. పోలేపల్లి గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన సిరిగిరి లాలయ్య రోడ్డు ప్రమాదంలో తన రెండు కళ్ళను కోల్పోయిన విషయం తెలుసుకున్న ఆయన బాధితునికి 10.000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో .మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, ఆమనగల్ పట్టణ అధ్యక్షులు మానయ్య,సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, రచ్చ శ్రీరాములు, మైసయ్య, నరేందర్ గౌడ్, అభినవ్ రెడ్, దినేష్, రాఘవేందర్, పాండు, కృష్ణ లతో పాటు స్థానిక నాయకులు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మేడేను జయప్రదం చేయాలి

- భావన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్




మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్21): మేడేను జయప్రదం చేయాలని భావన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్ అన్నారు.సోమవారం మండలంలోని అమీర్‌పేట్ గ్రామంలో మేడేకు సంబందించిన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఎన్నో ఏండ్ల పోరాట ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను తుంగలో తొక్కే కుట్రలు చేస్తోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్లు యాజమాన్యాలకు అనుకూలంగా ఉన్నాయని అన్నారు. నాలుగు లేబర్ కోడ్లు కేవలం కార్పొరేట్ శక్తులు అనుకూలంగా తీసుకువచ్చే అవకాశం ఉందన్నారు. కార్మికులకు స్వేచ్ఛ లేకుండా పోతుందని, యాజమాన్యాల చేతుల్లో బానిసలుగా ఉండాల్సిన పరిస్థితి దాపరించనుదని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మె చేసుకునే అవకాశం కూడా లేకుండా చేస్తోందన్నారు. పెట్టుబడిదారుల కోసం కేంద్రం రూ.35 లక్షల కోట్లు ఇచ్చిందన్నారు. కానీ కార్మికులకు మాత్రం కనీసం వేతనం రూ.26 వేలు ఇవ్వడానికి చేతులు రావడం లేదన్నారు. కనీసవేతనం ఇవ్వకపోగా దినసరి కూలి రూ.178 సరిపోతుందని. మోడీ ప్రభుత్వం జీవో తీసుకురావడం సిగ్గుచేటు అన్నారు. మన దేశంలో మోడీ ప్రభుత్వం రోజుకు 12 గంటలు కార్మికులు పనిచేయాలని నిర్ణయం చేయడం దుర్మార్గం అన్నారు. 24 గంటల్లో 8 గంటలు పని మాత్రమే చేయాలని ఇంటర్నేషన్ లేబర్ ఆర్గనైజర్ డిసైడ్ చేసిందన్నారు. 12గంటలు పనిచేయాలనే నిర్ణయాని కేంద్రప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని కోరారు. నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో భవిష్యత్లో అన్నీ కార్మిక సంఘాలతో ఐక్య ఉద్యమాలు చేపడుతామని కేంద్రాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మీరటి యాదయ్య, సిఐటియు మహేశ్వరం మండల కన్వీనర్ శేఖర్, బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ నాయకులు చింతల కృష్ణ, పసుపులూరి నరసింహ, రమేష్ సాగర్, చాకలి అంజయ్య, శ్రీశైలం, మంచినీళ్ల యాదయ్య తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్‌లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు




గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 21): జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని హిమాయత్‌సాగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాజ్యాంగ విశిష్టతను ఇంటింటికి తిరిగి తెలిపారు. దీంతో పాటు ప్రజలకు స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. అదే విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేశారన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేస్తూ అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్నార ని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాజేంద్రనగర్ ఏ బ్లాక్ అధ్యక్షులు డప్పు నవీన్ కుమార్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ బీసీ సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్ నేత, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, పీరంచెరువు మాజీ ఎంపీటీసీ భోగాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.